ఆదివారం

23 ఏప్రిల్ 2017

వార్త

శత వసంతాల ఉస్మానియా!

అది చదువుల మాగాణం

mohan PUBLICATIONS
Granthanidhi.blogspot.in
ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆరోగ్యాది అనేక విషయాలు తెలుసుకోండి... ఫేస్‌బుక్
FB@mohanpublications
మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదుట,
రాజమహేంద్రవరం – 533 101.
Mohanpublications.com
SUNDAY SPECIAL MAGAZINES
గ్రంథనిధి

అందులో తప్పేంటి?

టివి యాంకర్ రష్మి అంటే అందరూ గుర్తుపడతారు. ఇక.. ఇటు సినిమాల్లో కూడ చాన్సులు పొందుతూ, ఆమె హాట్ హాట్‌గా కన్పిస్తూ, బుల్లితెర ద్వారా పెద్ద ఇమేజ్ తెచ్చుకోవాలని తాపత్రయపడుతోంది.. దీనిలో ఆమె చాలా భాగం సక్సెస్ అయినట్టే కన్పిస్తోంది.. గుంటూరు టాకీస్ ఆమె వల్లనే కమర్షియల్‌గా సక్సెస్ అయిందని చెబుతున్నారు.. అందులో ఆమె నటించిన ఓ హాట్ సాంగ్ యూట్యూబ్‌ను షేక్ చేస్తోంది.. ఇక బుల్లితెరపై కూడ ఈ అమ్మడు హాట్ హాట్‌గానే కన్పిస్తోంది. ఇదిలా ఉండగా, సకుటుంబ సమేతంగా చూసే బుల్లితెరపై ఆమె హాట్ హాట్‌గా ..అందునా కుటుంబం యావత్తూ చూసే ప్రైమ్ టైమ్‌లో.. పాపులర్ షోల్లో ఆమె వస్త్రధారణపై ఎప్పటినుంచో విమర్శలున్నాయి.. దీంతో ఈ భామ మండిపడింది.. హీరోయిన్లు అందాలు ఆరబోస్తే తప్పుకాదు.. యాంకర్లు స్కర్ట్‌లు, మిడ్డీలు, మినీ షార్ట్స్ వేసుకుంటే తప్పేముందని మండిపడింది.. వెండితెరపై అయితే ఎగబడి చూస్తారు. మరి బుల్లితెరపై చేస్తే తప్పా? అని వాదించింది.. తన సాంగ్ యూట్యూబ్‌లో సంచలనం సృష్టించటం తన గొప్పతనమని, సోషల్ మీడియాలో ఎన్నో వీడియోలు ఉండగా, తననే ఎందుకు చూస్తున్నారని తెలిపింది. మొత్తానికి తాను టాలీవుడ్ సన్నిలియోన్ అని ఒప్పుకోవాల్సిందే అంటున్నారు.

తారాతీరం

ప్రిన్స్ పక్కన బికినీ భామే

కొరటాల శివ దర్శకత్వంలో మహేష్‌బాబు చేయనున్న 'భరత్ అను నేను' సినిమా త్వరలోనే మొదలు కాబోతోంది.. ఈ సినిమాలో హీరోయిన్‌గా ఎవర్ని ఫిక్స్ చేస్తారు? అనే విషయంలోనే ఇప్పటివరకు ఒక క్లారిటీ రాలేదు. అయితే ఈ సినిమా మేకర్లు ఎట్టకేలకు ఒక బాలీవుడ్ భామే కన్ఫామ్ అంటూ ఇపుడు కొన్ని ఫీలర్లు బయటకు వచ్చేశాయి. నిజానికి ఈ పొలిటికల్ థ్రిల్లర్ మూవీలో రకుల్ చేస్తోందంటూ సడన్‌గా కొని రూమర్లు పుట్టుకొచ్చాయి.. ఇంకా మురుగదాస్ సినిమాలో ఆమెతో పండించిన కెమిస్ట్రీ ఎలా ఉంది? అనే విషయంపై అసలు ఎటువంటి ఫీడ్ బ్యాక్ రాకుండానే మహేష్‌తో మళ్లీ ఆమె అని టాక్ వచ్చిందిలే.. అయితే ఈ సినిమా చేయటానికి బికినీ బ్యూటీ కియారా అద్వాని ఒప్పుకుందని సంకేతాలు పంపేశారు.

ఢిల్లీలోనే ఫ్యాషన్‌కు ఇంపార్టెన్స్

బాలీవుడ్ బ్యూటీ సనాఖాన్ ఎప్పటికప్పుడు ట్రెండీగానే ఉంటోంది.. కెరీర్‌ను కూడ అందుకు తగ్గట్టుగా మార్చేసుకుంటూ ఉంటుంది.. తెలుగులో కళ్యాణ్‌రామ్ కత్తి, గగనం. మిస్టర్ నూకయ్య- వంటి చిత్రాల్లో నటించిన సనా ఆ తర్వాత సల్మాన్‌ఖాన్ జైహోలో కూడ యాక్ట్ చేసింది. ఆ వెంటనే వజహ్ తుమ్ హో అంటూ అడల్ట్ మూవీ చేసి ఆశ్చర్యపరిచేసింది. ఇపుడీ 28 ఏళ్ల ట్రెండీ బ్యూటీ.. ఢిల్లీలో డ్రెసింగ్‌పై పెద్ద లెక్చర్‌నే ఇచ్చేసింది. 'ఢిల్లీలో కన్పించినంతగా మంచి డ్రెసింగ్‌తో ముంబై క్లబ్‌లు, కేఫ్‌ల్లో కూడ జనాలు కన్పించరు.. బయటకు వెళ్లేటపుడు అందంగా డ్రెస్ చేసుకుని వెళ్లటంపై ఢిల్లీ ప్రజలకు ఎక్కువ అవగాహన, ప్రాధాన్యత ఉన్నాయి.. ముంబైలో ఇది కాసింత తక్కువే.. ఫ్యాషన్ కేపిటల్ అయిన ముంబైకంటే దేశ రాజధాని ఢిల్లీలోనే ఫ్యాషన్‌కు ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తారని సనాఖాన్ చెప్పటం ఆసక్తికర విషయమే!

కె. లీలా సువర్ణ

పాజిటివ్ లైఫ్

డా॥ A.M. రెడ్డి
సీనియర్ వైద్యులు,
పాజిటివ్ హోమియోపతి
హైదరాబాద్, నిజామాబాద్
హన్మకొండ, కరీంనగర్, ఖమ్మం
Ph: 903-056-1144
767-200-2000

హెపటైటిస్ బి-హోమియో చికిత్స

హెపటైటిస్ - బి అనేది కాలేయానికి సంబంధించిన వ్యాధి, హెపటైటిస్-బి వైరస్ ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది, ఈ వ్యాధి ఆసియా మరియు ఆఫ్రికా ఖండాలలో చాలా చోట్ల ప్రబలంగా ఉంది, మొత్తం జనాభాలో వీరు 3-5 శాతం వరకూ ఉన్నట్లు అంచనాలు చెబుతున్నాయి, కాలేయానికి వాపు రావటం, వాంతులు, పచ్చకామెర్లు ఈ వ్యాధి లక్షణాలు, ఈ వ్యాధి ముదిరితే కాలేయం గట్టిబడిపోయి లివర్ కాన్సర్‌కు దారి తీసే ప్రమాదం ఉంది.

వ్యాధి వ్యాప్తి: ఒకసారి హెపటైటిస్ - బి వైరస్ ఒంట్లో ప్రవేశించిన తర్వాత ఒంట్లో వైరస్ సంఖ్య విపరీతంగా పెరుగుతూ కాలేయాన్ని దెబ్బతీస్తుంది, ఈ వైరస్ వ్యక్తి శరీరంలోని అన్ని స్రావాలలో అనగా రక్తంలోని, వీర్యం, లాలాజలంలోనూ ఉంటాయి. శారీరక కలయిక, రక్తమార్పిడి, సూదులు, సిరంజిలు మరియు తల్లి నుండి బిడ్డకు సంక్రమించవచ్చు.

హోమియో వైద్యం : పాజిటివ్ హోమియోపతిలో హెపటైటిస్-బికి అద్భుతమైన వైద్యం అందుబాటులో ఉంది. క్రానిక్ హెపటైటిస్ తో బాధపడేవాళ్లకు మందుల వాడకంలో రోగ నిరోధక శక్తిని పెంపొందించవచ్చు బ్రైయోనియా, లైకోపోడియం , వక్స్‌వామికా, చెలిడోనియం తదితర మందులను రోగి మానసిక, శారీరక వ్యాధికారక స్థితిని మరియు వ్యాధి లక్షణాలను పరిగణలోనికి తీసుకొని కాన్‌స్టిట్యూషన్ పద్ధతిలో వైద్యుల సూచన మేరకు హోమియో మందుల వాడటం వల్ల క్రానిక్ హెపటైటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు, ఆక్యూట్ హెపటైటిస్ ను శాశ్వతంగా, ఎలాంటి దుష్పరిణామాలు లేకుండా, సురక్షితంగా తగ్గించడం జరుగుతుంది

An ISO 9001 - 2000 Certified ®

The art of healing

పాజిటివ్ హోమియోపతి

www.drpositive.in

హెర్పిస్ కు అద్భుతమైన హోమియో చికిత్స

హెర్పిస్ సింప్లెక్స్, ఇది వైరస్ క్రిముల ద్వారా సంక్రమించే వ్యాధి. అంటువ్యాధి. పూర్తిగా నయం చెయ్యటం కష్టమే, వస్తూ పోతూవుంటుంది. దీనికి హెర్పిస్ సింప్లెక్స్ వైరస్ 1మరియు హెర్పిస్ వైరస్-2 కారణాలుగా గుర్తించారు, అత్యధిక కేసులు హెర్పిస్ వైరస్-2 కారణాంగా సంక్రమిస్తున్నట్లు నిర్ధారించడం జరిగింది, అయినా ఈ రెండు రకాల వైరస్ మూలంగా నోరు, జననేంద్రియాలను హెర్పిస్ వ్యాధి సంక్రమిస్తున్నట్లు నిర్ధారించారు.

చర్మానికి చర్మం తాకినందువల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుంది, చర్మం మీద ఎక్కడా గుల్లలు కనిపించని కేసుల ద్వారా కూడా ఇన్ఫెక్షన్ సంక్రమిస్తున్నట్లు గుర్తించారు, స్త్రీలలో యోని నుండి వెలువడే స్రావాలలో (పైన గుల్లలు లేనప్పటికి) వైరస్ క్రిములున్నట్లు కనుగోనడం జరిగింది. ఈ హెర్పిస్ సింప్లెక్స్ తీవ్రమైన అంటువ్యాధి, ఈ వ్యాధి సోకిన స్త్రీలు గర్భవతులైతే వైద్యుని తప్పనిసరిగా సంప్రదించాల్సి ఉంటుంది. కాన్పు సమయంలో ఈ వ్యాధి-పుట్టే బిడ్డకు సంక్రమించే అవకాముంది ఈ వైరస్ సోకి పుట్టపోయే బిడ్డలకు కంటిచూపు పోయే ప్రమాదముంది. మెదడు వాపు లాంటి వ్యాధులు సంక్రమించి శిశువు ప్రాణాలకు ప్రమాదం రావచ్చు.

హెర్పిస్ వైరస్ మెదడులోని నాడీ కణాలలో దాగి వుండి దేహరక్షణ వ్యవస్థకు తెలియకుండా నిద్రాణంగా ఉండిపోవచ్చు, మధ్యమధ్యలో ఈ క్రిములు విజృభించి జననేంద్రియాల వల్ల గుల్లలకు కారణమవుతుండోచ్చు, రోగనిరోధక వ్యవస్థ ఒత్తిళ్ళుకు గురైన సందర్భంలో ఇలా జరిగే అవకాశాలు ఎక్కువ, అలానే వ్యాధి మూలకంగా రోగనిరోధక వ్యవస్థ బలహీనపడిన సందర్భంలోనూ వైరస్ క్రిములు విజృంభించొచ్చు. హెర్పిస్ వైరస్ వలన రెండు ఇతరత్రా ప్రమాదకర వ్యాధులు సంప్రాప్తించే అవకాశం ఉంది, ఇది ఉంటే ఎయిడ్స్‌కారక హెచ్ఐవి తేలికగా సోకే అవకాశం ఉంది, మరొకటి హ్యూమన్ పాపిలోమా వైరస్, దీనివల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుంది.

రోగి మానసిక, శారీరక వ్యాధికారక స్థితిని మరియు వ్యాధి లక్షణాలను పరిగణలోనికి తీసుకొని కాన్‌స్టిట్యూషన్ పద్ధతిలో వైద్యుల సూచన మేరకు హోమియో మందుల వాడటం వల్ల తగ్గించడం జరుగుతుంది

బేగంపేట | అమీర్‌పేట | జుబ్లిహిల్స్ | కొండాపూర్ | కూకట్‌పల్లి | విక్రమ్‌పురి | A.S.రావు నగర్
కాచిగూడ | దిల్‌సుఖ్‌నగర్ | మెహిదీపట్నం | నిజామాబాద్ | హన్మకొండ | కరీంనగర్ | ఖమ్మం | తమిళనాడు
Toll Free: 1800-108-1900

ఆదివారం వార్త

23 ఏప్రిల్ 2017

మంచి ముత్యాలు

దుస్తులు మాసిపోతేనూ,
ఇల్లు మురికిగా ఉంటేనూ సిగ్గుపడతాం.
మరి మన మనోభావాలు మాసినపుడు,
స్వభావానికి మురికి అంటినపుడు
ఎందుకు సిగ్గుపడం?

-మార్క్ ట్వైన్

విషయ విశేషం

'సంఘీ'భావం
మందులే కాదు చికిత్స కూడా అందించాలి.. 5
మూడో కన్ను
'మాయ'ల హామీలు....6
కవర్‌స్టోరీ
శత వసంతాల ఉస్మానియా!
అది చదువుల మాగాణం..8
కథ
కొక్కొరోకో....20
ఈవారం కవిత్వం
మట్టితల్లి కన్నీళ్లు...23
చిన్నకథలు
ప్రాయశ్చితం, తెలివితక్కువ దద్దమ్మ..24

చిత్రభారతి
నా పాట నీనోట పలకాల సిలకా....30
ఇంకా..కృతి, మొగ్గ, నవ్వుల్..రువ్వుల్,
వాస్తు వార్త, పదమథనం
..వారఫలం..
వగైరా... వగైరా.

భావ వీచిక

పుస్తకం.. మనో దీపిక

పుస్తకం హస్తభూషణం.. ఇది ఒకప్పటి మాట. ఇప్పుడు మొబైల్ లేని చేయే కనిపించదు. పుస్తకాలను సైతం నెట్‌లోనే చదివేస్తున్న రోజులు. ఏమైనా హాయిగా మనకు నచ్చినచోట కూర్చుని పుస్తకం పట్టుకుని ఆ ప్రపంచంలోకి వెళ్లటం అదో యోగం. ఈరోజు ఏప్రిల్ 23.. ప్రపంచ పుస్తక దినోత్సవం. ఈ తేదీకి ఎంతో విశిష్టత ఉంది. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మహా రచయిత విలియం షేక్స్‌పియర్ జయంతి రోజు కూడా ఇదే కావటం. యునెస్కో ఏటా ఈ రోజున ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుంది. యువతలో, పిల్లల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెంచటం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు ఉంటాయి. అంతేకాకుండా రచయితలకు, పబ్లిషర్లు..మొదలైనవారికి ఉండే సమస్యలను గురించి చర్చిస్తారు కూడా. అందుకే ఈరోజును వరల్డ్ బుక్ అండ్ కాపీరైట్ డే అంటారు. తొలి ప్రపంచ పుస్తకదినాన్ని 1995లో నిర్వహించారు. ప్రసిద్ధ స్పానిష్ రచయిత మిగ్యుయల్ డే సర్వాంటెస్ వర్ధంతి కూడా ఈరోజునే. గతంలో స్పానిష్‌లో ఏప్రిల్ 23ను 'రోజ్ డే'గా జరుపుకునేవారు. పరస్పరం గులాబీలు ఇచ్చుకుని ప్రేమాభిమానాలు చాటుకునేవారు. సర్వాంటెస్ మరణంతో వారు గులాబీలకు బదులు పుస్తకాలను ఇచ్చిపుచ్చుకుని ఆ రచయితను సంస్మరించుకోసాగారు. అలా క్రమంగా అది పుస్తక దినోత్సవంగా రూపుదిద్దుకొంది. పుస్తక దినోత్సవాన్ని మనదేశంలోనూ ఘనంగానే జరుపుకుంటాం. ఆ రోజున పుస్తక ప్రదర్శనలు, కొత్త పుస్తకావిష్కరణలు వగైరాలు జరుగుతుంటాయి. పుస్తకాలు అచ్చువేయటంతో సరిపోదు. ఎందుకంటే దానికి మూలమైన పుస్తక పఠనమనే అలవాటు మళ్లీ విరివిగా చోటు చేసుకుంటే తప్ప, పుస్తక దినోత్సవం సార్థకం కాదు. అక్షరమే వెలుగు..అక్షరమే అమ్మ..అక్షరం అక్షయం..అని అర్థం చేసుకోగలిగితే రోజులో కొద్ది సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించగలిగితే మనిషికి విజ్ఞానం, వికాసం జంట ప్రయోజనాలు చేకూరుతాయి. పుస్తకం మనిషిలో చైతన్యాన్ని పెంచుతుంది, వివేకాన్ని, వివేచననూ పెంచుతుంది. పుస్తకం ఓ మనోదీపిక!

తేఖ

ప్రయోజనాత్మకం..

ఏప్రిల్ 9 వార్త ఆదివారం అనుబంధంలో అందించిన కవర్ స్టోరీ 'మాత్ర సింపుల్..మందు పవర్‌ఫుల్ హోమియో మెడిసిన్!' ఎంతో ప్రయోజనాత్మకంగా ఉంది. హోమియోను కనుగొన్న శామ్యూల్ హానిమన్ గురించి, హోమియో చరిత్ర, మందుల తయారీ, వగైరాలను ఎంతో బాగా వివరించారు.

-గున్నేపల్లి భీమశంకర్, అమలాపురం;
ఎన్.మనోజ్, నిజామాబాద్.

విలువైన విశ్లేషణ..

ఏప్రిల్ 9 వార్త ఆదివారం అనుబంధం 'మూడోకన్ను'లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు నైతిక విలువలు లోపించిన మనుషులుగా ముద్రపడినవారు పదవుల్లో తగరు అని చక్కగా విశ్లేషించారు.

-కొత్తపల్లి హరిబాబు, గుంటూరు.

సంచిక నచ్చింది..

ఏప్రిల్ 9 వార్త ఆదివారం అనుబంధంలో రైతు క్షేమ ప్రాధాన్యాన్ని వివరించిన భావవీచిక బాగుంది. 'సంఘీభావం' లో వేసవిని ఎదుర్కోవటంపై చేసిన సూచనలు అనుసరణీయాలు. మేడంగారి ఉపదేశం కథ బాగానవ్వించింది. 'వాళ్లను అలా వదిలేద్దాం' కవిత కొత్త ఆలోచనలను రేకెత్తించింది. 'అనశ్వరప్రేమ' ఆసక్తిదాయకంగా ఉంది.

హోమియో గురించిన కవర్ కథనం ఉపయోగకరంగా ఉంది.

-డా.శివభూషణం, కర్నూలు.

ఎంతో ఉపయుక్తం..

ఏప్రిల్ 9 వార్త ఆదివారం అనుబంధంలో 'మాత్ర సింపుల్..మందు పవర్‌ఫుల్ హోమియో' గురించిన కవర్‌స్టోరీ ఎంతో ఉపయుక్తంగా ఉంది. హోమియో ప్రత్యేకతలను చక్కగా వివరించారు. మహానగరంలో మనుగడ' కథ నేటి పరిస్థితులకు అద్దంపట్టింది. 'వాళ్లని అలానే వదిలేద్దాం' కవిత భావస్ఫోరకంగా ఉంది. చిత్రభారతి ఆసక్తిదాయకంగా ఉంది. 'బలివాడ కాంతారావు సాహితీయానం' ఎన్నో విషయాలు తెలిపింది. 'కృతి' కొత్త పుస్తక పరిచయ భాగ్యం కలిగిస్తోంది.

-ఎం.కనకదుర్గ, తెనాలి; పక్కి రాధాగోపాలకృష్ణ, నేమాని సుభాష్‌చంద్రబోస్, వైజాగ్.

అపోహలను దూరంచేసింది..

ఏప్రిల్ 9 వార్త ఆదివారం అనుబంధంలో కవర్‌స్టోరీ హోమియోపై అపోహలను దూరం చేసింది. రైతు క్షేమ ప్రాముఖ్యతను తెలిపిన భావవీచిక చక్కగా ఉంది. 'మూడోకన్ను' లో ఉటంకించినట్లు ప్రజా ప్రతినిధులే దారి తప్పితే, రచయిత సూచించినట్టు తగు చర్యలు చేపట్టక తప్పదు.'సంఘీ'భావం'లో తెలిపినట్లు ఎండ మంటలనుంచి ప్రజలను కాపాడటం పాలకుల తక్షణ కర్తవ్యం.

-అత్తివిల్లి బాలసుబ్రహ్మణ్యం, కూకట్‌పల్లి.

‘సంఘీ’భావం

మందులే కాదు చికిత్స కూడా అందించాలి..

దేశంలో మెజార్టీ ప్రజలను రుణగ్రస్తులను చేస్తున్న వైద్య, ఆరోగ్య రంగానికే మొదట చికిత్స జరగాలని ప్రధాని నరేంద్రమోడీ కోరడం ఆనందించదగ్గ పరిణామం. ప్రజల వాస్తవ సమస్యపై ఆయన స్పందించడమే కాకుండా చికిత్సలో ప్రధానమైన అన్ని మందుల ధరలు తగ్గాలని ఆయన కోరారు. కోరడమే కాకుండా దేశవ్యాప్తంగా జనరిక్ మందులనే వైద్యులు సూచించాలని, దీనికోసం చట్టం కూడా తీసుకురాబోతున్నట్లు నరేంద్రమోడీ ప్రకటించారు. ఇది పేద, మధ్య తరగతి వర్గాలకు వరంలాంటిదేనని ప్రకటించవచ్చు. ఒక్క మందులే కాదు వైద్య చికిత్స కూడా అందుబాట్లోకి వస్తే మెజార్టీ ప్రజల అనారోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. డాక్టర్లు ఇకపై ఖరీదైన బ్రాండెడ్ మందులు కాకుండా చౌకగా లభించే జనరిక్ మందులనే సూచించాలని, ఉల్లంఘించినవారిని చట్టంప్రకారం శిక్షించేలా చర్యలు తీసుకుంటామని కూడా ఆయన హెచ్చరించారు. అంతటితో ఆగకుండా తాను జనరిక్ మందుల వినియోగాన్ని పెంచడానికి జన ఔషధి దుకాణాలను పెంచాలని ఒత్తిడి తెస్తున్నందుకు వైద్య రంగంలోని కొన్ని శక్తుల నుంచి వత్తిళ్లు కూడా వస్తున్నాయని నరేంద్రమోడీ ఇటీవల ఒక ఆస్పత్రి ప్రారంభోత్సవ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు.

సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోడీనే వైద్య రంగాన్ని వాణిజ్యమయం చేస్తున్న సంస్కృతిని తూర్పార పట్టడం, అందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించడం సాధారణ విషయం కాదు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి, ప్రజల ఆరోగ్య ఖర్చుల భారం తగ్గించడానికి ఆయన ఈ సాహసోపేత జనరిక్ చికిత్సను సూచించారు. అయితే ఇది ఎంతవరకు క్షేత్రస్థాయిలో అమలవుతుందనేది ముమ్ముందు పరిశీలించాలి. బ్రాండెడ్ మందులకు జనరిక్ మందులకు పనిచేసే విషయంలో తేడా ఉండదు. పేటెంట్ వున్న మందులను బ్రాండెడ్ అంటారు. కాలపరిమితి తీరితే వాటిని జనరిక్‌గా వాడతారు. కానీ దేశంలో జనరిక్ మందులకన్నా వంద నుంచి అయిదు వందల శాతందాకా ఎక్కువగా ఉండే బ్రాండెడ్ మందులనే వైద్యులు సూచిస్తున్నారు.

మరో గత్యంతరం లేక కష్టమైనా తల తాకట్టు పెట్టయినా ఆరోగ్యంకోసం స్థోమత లేకున్నా అప్పులతో ప్రజలు వైద్యం చేయించుకుంటున్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా జనరిక్ మందులు రావాల్సిందేనని ప్రజల్లో 80 శాతందాకా వాటినే వాడేవిధంగా, డాక్టర్లు వాటినే సూచించే విధంగా చట్టపర చర్యలు తీసుకుంటామని నరేంద్ర మోడీ ప్రకటించడం వైద్య, ఆరోగ్య ఫార్మా రంగంలో సంచలన విషయంగా మారింది.

అభివృద్ధి చెందిన అమెరికాలో 80 శాతందాకా జనరిక్ మందులనే వాడతారు. కానీ అమెరికాకు ఆ మందులను ఎక్కువగా ఎగుమతి చేసే భారతదేశం మాత్రం ఖరీదైన బ్రాండెడ్ మందులను వాడుతున్నది. వైద్య రంగంలో డాక్టర్లకు-ఫార్మా రంగానికి మధ్య ఉన్న వాణిజ్య లింకు పేద, మధ్య తరగతి ప్రజల పాలిట బ్రాండెడ్ శాపంగా మారింది. జీవనశైలి వ్యాధులైన డయాబెటిస్, కిడ్నీస్, హృదయ సంబంధ క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులకోసం డాక్టర్లు సూచించే బ్రాండెడ్ మందుల ధరలు వేలల్లో వున్నాయి. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ కూడా ఖరీదైందే. బి.పి, షుగర్ లాంటి సమస్యలు ఎక్కువ మందిని పీడిస్తున్నాయి. దీనికి కారణం గాలి, నీరు, తినే తిండి కలుషితం కావడమే. ఏటా 6 కోట్ల మంది ప్రజలు బ్రాండెడ్ మందులు కొని అప్పుల ఊబిలోకి వెళ్తున్నారు. భారతదేశంలో సొంత ఖర్చుతో వైద్యం చేయించుకునేవారి శాతం 75గా ఉండగా, డెన్మార్క్‌లో 15 శాతం, బ్రిటన్‌లో 18 శాతం మాత్రమే ఉన్నారంటే మన దేశంలో వైద్యంకోసం సొంత ఖర్చు ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

గ్రామీణ ప్రాంతాల్లోనయితే 79 శాతందాకా ప్రజలు తమ కష్టార్జితం నుంచి మందులకోసం, చికిత్సకోసం ఖర్చు చేస్తున్నారు. చివరకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు కూడా అతి ఖరీదుగా మారాయి. దేశంలో 20 శాతాన్ని మించి ప్రజలు ఆరోగ్య బీమా చేయించుకోవడం లేదు. దీంతో ప్రాణాంతక వ్యాధుల బారిన పడితే వైద్యం ఖర్చే వారి ప్రాణాలను తీస్తున్నది. అప్పులతో వైద్యంకన్నా చావే శరణ్యమనే పరిస్థితి ఏర్పడడం నరేంద్రమోడీని కదిలించి ఉండవచ్చు. అందుకే ఆయన జనరిక్ మందులపై తన అభిప్రాయాన్ని నిర్మొహమాటంగా ప్రకటించారు. మందులే కాకుండా వ్యాధులను నిర్ధారించే డయాగ్నసిస్ సేవలు, చికిత్స, ఆ తరువాత ఖర్చులు కూడా గణనీయంగా తగ్గాల్సిన అవసరం ఉంది. అమెరికాలో 2015లో ప్రజలు జనరిక్ మందులను వాడటంవల్ల 14 లక్షల కోట్లను ఆదా చేసుకున్నారని అక్కడి జనరిక్ ఫార్మా సంఘం అంచనా వేసింది. అక్కడ గడిచిన దశాబ్దంలో జనరిక్ మందులను వాడటం వల్ల 94 లక్షల కోట్ల ధనాన్ని మిగిల్చుకోగలిగారంటే బ్రాండెడ్ ప్రజల జీవితాలను ఏ విధంగా పీల్చి పిప్పి చేస్తున్నదో అర్థం చేసుకోవచ్చు.

30 కోట్ల జనాభా ఉన్న అమెరికాలోనే అంత ఆదా అయితే, 130 కోట్ల ప్రజలున్న భారతదేశంలో జనరిక్ మందులు వాడితే ఎంత ఆదా చేసుకోవచ్చో అమెరికా అనుభవాన్ని చూసి అర్థం చేసుకోవచ్చు. నరేంద్ర మోడీ మందులనే కాకుండా, రోగ నిర్ధారణను, చికిత్సను అందుబాట్లోకి తేవాలని సామాజిక సంస్కరణాభిలాషులు కోరుతున్నారు. వైద్య రంగంలో పెచ్చరిల్లుతున్న విష సంస్కృతిని కట్టడి చేయాలంటే ఇంకా అనేక సంస్కరణలు తీసుకు రావాలి. శవాలకు చికిత్స అందించే ప్రైవేటు దోపిడీ అంతానికి మామూలు చర్యలు సరిపోవు. కఠినాతి కఠిన చర్యలు తీసుకుంటే తప్ప ప్రజలకు అనారోగ్య ఖర్చుల భారం తగ్గే పరిస్థితి కనిపించడం లేదు.

దీనికోసం కేంద్ర స్థాయిలోనే కాకుండా రాష్ట్రాల స్థాయిలోను ఆరోగ్య ఉద్యమం ప్రారంభం కావాలి. చికిత్సల రేట్లను కూడా క్రమబద్ధీకరించాలి. దేశమంతటా ప్రైవేటు వైద్యంకన్నా ప్రభుత్వ వైద్యమే మేలనే విధంగా దేశంలోని 25 వేల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 760 జిల్లా ఆసుపత్రులను లక్షా యాభై వేల ఆరోగ్య ఉప కేంద్రాలను సంస్కరించాలి. వాటికి ప్రజలు క్యూలు కట్టేలా మౌలిక వసతులు, డాక్టర్లు, సిబ్బందిని నియమించాలి. మందులను అందించాలి. ప్రజలు ఎవరూ ప్రైవేటు బాట పట్టకుండా సర్కారు వైద్యానికి ప్రాధాన్యం ఇచ్చేలా వాటిని ఉపయోగంలోకి తీసుకురావాలి. అప్పుడే మొత్తం వైద్య, ఆరోగ్య రంగానికి పట్టిన శని విరగడవుతుంది. ప్రజలు పూర్తి స్థాయిలో ఉపశమనం పొందుతారు.

– డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ

మూడో కన్ను

'మాయ'ల హామీలు!

- ఎ.వి.వి. ప్రసాద్

సామాజిక వర్గమేగాని, సామాజిక న్యాయం ఎన్నికల మేనిఫెస్టోల్లో కనిపించడం చాలా తక్కువ. దేశంలో ఓట్ల రాజకీయమంతా పేదల చుట్టూ, రైతుల చుట్టూ పరిభ్రమిస్తూంటుంది. ప్రతి పార్టీ రైతును తమ ఆత్మబంధువుగానే భావిస్తుంటుందిగాని వారికోసం చాలా పెద్ద పెద్ద హామీలే ఇస్తుందిగాని ఏటా కొన్ని వేల మంది రైతులు ఎందుకు ఆత్మహత్య చేసుకొంటున్నారంటే మాత్రం ఏ పార్టీ జవాబు చెప్పదు. నిజంగా పార్టీలు రైతులు, పేదల శ్రేయస్సును కాంక్షించినట్లయితే స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని దశాబ్దాల తర్వాత కూడా ఇంకా 'ఉచిత హామీలు' ఇవ్వాల్సిన పరిస్థితి ఎందుకు ఉంటుంది? లక్షల కోట్లు దాటే ఎన్నికల హామీలు అమలు చేయడానికి ప్రయత్నించడంవల్ల ఎంతో విలువైన ప్రజాధనం అనుత్పాదక కార్యకలాపాల వైపు ఎక్కువగా మళ్లుతోంది. దానివల్ల ఉత్పాదక కార్యక్రమాల కోసం విపరీతంగా అప్పులు చేయవలసి వస్తోంది. 'ప్రజాధనం నిర్వహణ'లో అందుకే అసమతౌల్యం పెరిగిపోయి ఆర్థిక వ్యవస్థ కుంగిపోతోంది...

ఎన్నికలకు ముందు ఎన్నెన్నో హామీలు
ఇచ్చు వారె చూడ ఎచటనైన;
దాటగానె ఏరు తగలేయుదురు తెప్ప
విశ్వవినుత నామ! వినురవేమ!!

తాము ఇచ్చిన ఎన్నికల హామీలకు ఆయా పార్టీలు ఎంతవరకు కట్టుబడుతున్నాయి? చాలా ఆకర్షణీయంగా, ఎంతో సమయాన్ని, ధనాన్ని వెచ్చించి రూపొందించే ప్రణాళికలు ఎన్నికల తర్వాత మరుగున పడిపోతున్నాయా? కేవలం చిత్తుకాగితాలుగా మిగిలిపోతున్నాయా? ఇవి కొన్ని ధర్మ సందేహాలు. సాధారణంగా ప్రజలకు కలిగే ఈ సందేహాలే ఈ మధ్య సాక్షాత్తు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కూడా కలిగాయి. 'ఎన్నికలు-ఆర్థిక సంస్కరణలు' అంశంపై న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన ఒక సదస్సులో ఆయన మాట్లాడుతూ పార్టీల ఎన్నికల ప్రణాళికలపై ఎంతో ఆగ్రహం కనబరిచారు. పార్టీలపై ఆయన చేసిన వ్యాఖ్యలను జాగ్రత్తగా పరిశీలిస్తే, ఇంత కాలం ఓటర్లు ఆయా పార్టీలను ఎంత గుడ్డిగా నమ్ముతున్నారో అర్థమవుతుంది. ఆయన చాలా సీరియస్‌గా చేసిన వ్యాఖ్యలు దేశంలోని ప్రస్తుత అస్తవ్యస్త పరిస్థితికి అద్దం పట్టేవిగా కనిపిస్తాయి. రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కూడా అదే సదస్సులో పాల్గొనడం, ఆయన వింటుండగా సిజె ఖేహర్ ఆ వ్యాఖ్యలు చేయడంతో అవి మరింత ప్రాధాన్యాన్ని సంతరించుకొన్నాయి. వాటిపై రాష్ట్రపతి ప్రణబ్ కూడా అదే విధమైన స్పందన వ్యక్తం చేయడంతో పార్టీల ఎన్నికల హామీలపై తర్వాత దేశ వ్యాప్తంగా ఒక చక్కని చర్చ కూడా మొదలయింది. కనీసం అప్పుడప్పుడైనా ఇలాంటి చర్చలు జరిగితేనే ప్రజాస్వామ్యం ఆరోగ్యవంతంగా ఉందనిపిస్తుంది.

ఎన్నికల హామీలు చిత్తుకాగితాలుగా మిగిలిపోకూడదనుకుంటే ఏం చేయాలి? అనే ప్రశ్నకు సరైన సమాధానమే లభించదు. ఒక్కొక్క పార్టీ వెనుక ఒక్కో కులం చక్రం తిప్పుతూండడంతో ఎన్నికల హామీలు కూడా తదనుగుణంగానే రూపుదిద్దుకొంటున్నాయి. ఎన్నికల్లో ఓట్లకోసం కులపరమైన అంశాలను రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా మలచుకొంటున్నాయి. ఒక సామాజిక వర్గం వారే పార్టీల్లో ఆధిపత్యం చెలాయిస్తుండడంతో, ఎన్నికల్లో ఎలాంటి హామీలు ఇచ్చినా ఆ తర్వాత అంటే అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే సామాజిక వర్గానికి ఎక్కువ ప్రయోజనం చేకూర్చుతుండడంతో మిగిలిన సామాజిక వర్గాలు నిర్లక్ష్యానికి గురికావడం, అంతరాలు పెరిగిపోవడం, అశాంతి ఏర్పడడం, చివరికి ఆ పార్టీ పరాజయంపాలు కావడం జరుగుతున్నాయి. అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన పార్టీ కూడా తిరిగి అదే బాటలో సాగడంతో అదే చక్రం మళ్లీ తిరగడం మనకు కనిపిస్తూంటుంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గత ఆరున్నర దశాబ్దాలుగా కనిపిస్తున్న దృశ్యం ఇదే. గతంలో ఆ శాతం తక్కువగా ఉంటే, ఇప్పుడు ఎక్కువగా కనిపిస్తోంది. అంతే తేడా. కానీ రాజకీయ పార్టీల వైఖరిలో సైద్ధాంతికంగా వచ్చిన మార్పు ఏమీ లేదనే చెప్పాలి. ఎన్ని సార్లు ఎన్నికలు వచ్చినా, ఎన్నిసార్లు ఎన్నెన్ని హామీలు ఇచ్చినా దేశంలో పేదరికం ఇంకా గణనీయంగానే కనిపిస్తున్నదంటే, నిరుద్యోగం ఇంకా ప్రబలుతూనే ఉన్నదంటే సిజె అన్నట్లు హామీలు చిత్తు కాగితాలుగాక ఇంకేమవుతున్నాయనుకోగలం! పార్టీలను ఎవరు నిలదీయగలుగుతున్నారు? ఎందుకు ఆ పార్టీలను జవాబుదారీ చేయలేకపోతున్నారు? ప్రజాస్వామ్య వ్యవస్థలో లోపం వల్లనా? ఓటర్లలో పెరుగుతున్న బలహీనతల వల్లనా? ఇవి తప్పనిసరిగా ఆలోచించవలసిన అంశాలు.

ఎన్నికల హామీలలో ఇటీవల 'ఉచితం'పాలు ఎక్కువవుతుండడం కూడా ఆలోచించవలసిన విషయమే. అది ఉచితంగా ఇస్తాం, ఇది ఉచితంగా ఇస్తామంటూ ఓటర్ల బలహీనతలను పెట్టుబడిగా మార్చుకొనడానికి అన్ని పార్టీలు యథాశక్తి 'ఉచిత హామీల' వర్షం కురిపిస్తూనే ఉంటాయి. అయితే ఆ 'ఉచితా'ల్లో ఒక్కటి కూడా ఆయా పార్టీలు తమ సొంత నిధుల నుంచి ఇచ్చే ఆలోచన చేయవు. మెజారిటీ ప్రజలు కట్టే పన్నుల ఆదాయంనుంచే కొన్ని వర్గాలకు ఆ 'ఉచితా'లు అందివ్వడంవల్ల ఉత్పాదక కార్యకలాపాలకు ఉపయోగించవలసిన నిధులు పూర్తిగా పక్కదారి పడుతున్నాయి. పోనీ ఆ మేరకైనా నిజంగా లబ్ధిదారులకు ఆ 'ఉచితాలు' చేరుతున్నాయా? అంటే అదీ లేదు. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ కార్యకర్తలకే దాదాపు 90 శాతం 'ఉచితాలు' అందడం ఎక్కువగా కనిపిస్తూంటుంది. అంటే ఆయా కార్యకర్తలు లేదా ఒక వర్గం ఓటర్లు ఎప్పుడూ తమ గుప్పెట దాటకుండా ఉంచేందుకే పార్టీలు ఆలోచిస్తున్నాయిగాని నిజంగా ప్రజాశ్రేయస్సు కాంక్షించి కాదని కూడా దానినిబట్టి అర్థమవుతుంది. అందుకే ఎన్నికల మేనిఫెస్టో రిలీజ్ చేయకుండా ఒక్క పార్టీ కూడా బరిలోకి దిగలేని పరిస్థితి ఏర్పడుతోంది. పైగా ఆ హామీలు ఇవ్వడంలో కూడా పార్టీల మధ్య పోటాపోటీ. ఒక పార్టీ కలర్ టీవీలు ఇస్తానంటే మరో పార్టీ కలర్ టీవీలతోపాటు కేబుల్ కనెక్షన్ కూడా ఉచితంగా ఇస్తానంటుంది. ఒక పార్టీ కల్లు దుకాణాలు తిరిగి తెరిపిస్తానంటే మరో పార్టీ ఇంటింటికి కొన్ని లీటర్ల కల్లు ఫ్రీగా సరఫరా చేస్తానంటుంది. ఇదే ప్రజా శ్రేయస్సు అనుకోగలమా? ప్రజలకు నిజంగా ప్రయోజనం కలిగించని, అమలు చేయలేని 'ఉచిత హామీలు' ఆ మధ్య సుప్రీంకోర్టు దృష్టికి కూడా వెళ్లాయి. ఆయా ఉచిత హామీలను పరిశీలించిన సుప్రీంకోర్టు పార్టీలకు వాతలు పెడుతూ కొన్ని సలహాలను కూడా ఇచ్చింది. ఉచితాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వాటిని ఎన్నికల ప్రవర్తనా

నియమావళిలో కూడా చేర్చింది. ఆ నియమాలను ఉల్లంఘించే పార్టీలపై చర్యలు తీసుకొనే అధికారం కూడా ఎన్నికల కమిషన్‌కు ఉంది. కానీ వాస్తవానికి అలా చర్యలు తీసుకోవడం చాలా తక్కువగా కనిపిస్తూంటుంది.

****

సామాజిక వర్గమేగాని సామాజిక న్యాయం ఎన్నికల మేనిఫెస్టోల్లో కనిపించడం చాలా తక్కువ. దేశంలో ఓట్ల రాజకీయమంతా పేదల చుట్టూ, రైతుల చుట్టూ పరిభ్రమిస్తూంటుంది. ప్రతి పార్టీ రైతును తమ ఆత్మబంధువుగానే భావిస్తుంటుందిగాని వారికోసం చాలా పెద్ద పెద్ద హామీలే ఇస్తుందిగాని ఏటా కొన్ని వేల మంది రైతులు ఎందుకు ఆత్మహత్య చేసుకొంటున్నారంటే మాత్రం ఏ పార్టీ జవాబు చెప్పదు. నిజంగా పార్టీలు రైతులు, పేదల శ్రేయస్సును కాంక్షించినట్లయితే స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని దశాబ్దాల తర్వాత కూడా ఇంకా 'ఉచిత హామీలు' ఇవ్వాల్సిన పరిస్థితి ఎందుకు ఉంటుంది? లక్షల కోట్లు దాటే ఎన్నికల హామీలు అమలు చేయడానికి ప్రయత్నించడంవల్ల ఎంతో విలువైన ప్రజాధనం అనుత్పాదక కార్యకలాపాల వైపు ఎక్కువగా మళ్లుతోంది. దానివల్ల ఉత్పాదక కార్యక్రమాల కోసం విపరీతంగా అప్పులు చేయవలసి వస్తోంది. 'ప్రజాధనం నిర్వహణ'లో అందుకే అసమతౌల్యం పెరిగిపోయి ఆర్థిక వ్యవస్థ కుంగిపోతోంది.

ఈ విషయం ఆ పార్టీలకూ తెలుసు, వాటిని నడిపే అధినేతలకూ తెలుసు. తెలియనిదల్లా క్యూల్లో నిలబడి తమ 'ఓటుహక్కు' వినియోగించుకొనే ప్రజలకే. వ్యవస్థకు సామాజిక, ఆర్థిక అనారోగ్యం ఎంతగా పెరిగిపోతున్నా పాలకులు దానిని పక్కన బెట్టి ఓటు బ్యాంక్ రాజకీయాలకే ప్రాధాన్యమిస్తుండడంతో ఆ పార్టీలు సుసంపన్నమవుతున్నాయి. వాటిలోని నాయకులు కుబేరులవుతున్నారుగాని దారిద్ర్య రేఖకు దిగువన ఉండే ప్రజలు మాత్రం ఎన్ని దశాబ్దాలు గడిచినా అక్కడే ఉండిపోతున్నారు. వారు అక్కడ అలా క్షేమంగా ఉంటేనే ఆయా పార్టీలు మళ్లీ మళ్లీ అలాంటి హామీలు ఇవ్వగలుగుతాయి. అందుకే ఇస్తున్నాయి. వాటిలోని మర్మం సాధారణ ఓటర్లు కనిపెట్టలేకపోతున్నారు గనుకనే ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ప్రతి పార్టీ అంతటి 'సర్వ లక్షణ సుశోభితం'గా తమ మేనిఫెస్టోలను రూపొందించగలుగుతున్నాయి. గత లోక్‌సభ ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన ఎన్నికల ప్రణాళికల్లో ఒక్క పార్టీ అయినా ఎన్నికల సంస్కరణల గురించి, వాటిని అమలు చేయడం గురించి చెప్పగలిగిందా? లేదనే చెప్పాలి. రాజ్యాంగ ఆశయమైన సామాజిక న్యాయ సాధన గురించి చెప్పాయా? లేనేలేదు. అభ్యర్థుల అర్హతలను గుర్తించి ఓటు వేయడంగాక, ఆయా అభ్యర్థులు పంపిణీ చేసే డబ్బునో, ఇతర విలువైన వస్తువులనో చూసి అధిక శాతం ఓటర్లు క్యూల్లో నిలబడుతున్నారంటే అది ఏ రకమైన ప్రజాస్వామ్యమనుకోవాలి! దానిని ప్రోత్సహిస్తున్నది ఆ పార్టీలే కదా! మరి ఆ పార్టీల నేతలే అధికారంలోకి వచ్చాక నీతులు వల్లించడం చూస్తే వారిని ఏమని పిలవాలి?

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటి రెండు, మూడు ఎన్నికల వరకు పార్టీలు వ్యవహరించిన తీరు వేరు, ఇప్పుడు అనుసరిస్తున్న తీరు వేరు. ప్రజల సంక్షేమానికి తీసుకొన్న చర్యలను ఏకరువు పెట్టి అప్పట్లో ఓట్లను అభ్యర్థించడం కనిపించేది. తర్వాతనుంచి పరిస్థితులు మారిపోయాయి. చేసింది చెప్పడం తగ్గించి చేసేవి చెప్పడం ఎక్కువయింది. చేసేవి చెప్పడం అంటే కేవలం హామీలు ఇవ్వడమే. తర్వాత దశలో హామీలలోకి 'ఉచితం' ప్రవేశించి ఇప్పుడదే ప్రధానమైపోయింది. నిస్సహాయులను ఆదుకోవడంకంటె ముందు ప్రజలను నిస్సహాయులుగా మార్చడానికే పార్టీలు ప్రాధాన్యమిస్తున్నట్లు కనిపిస్తుంది. అటువంటి వాటిలో ఇటీవల ఎక్కువ ఆకర్షణీయంగా మారిన హామీలు రెండు కనిపిస్తాయి. ఒకటి: రైతు రుణమాఫీ కాగా; రెండోది: విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్. ఆచరణలో చాలా క్లిష్టమైన హామీలే అయినా ఏదోవిధంగా ఎంతోకొంత వాటిని అమలు చేసి కొన్నివర్గాల ఓట్లు చేజారకుండా ప్రయత్నించడమే పార్టీలలో ఎక్కువగా కనిపిస్తోంది. రైతులను రుణభారం నుండి గట్టెక్కించడానికి రైతు రుణమాఫీ అంటూ ప్రవేశపెట్టారు. కానీ ఆ రైతులు అలాంటి చిక్కులో కూరుకుపోవడానికి కారణమవుతున్నదెవరు? ఆ పార్టీలే కదా! రైతును ఆదుకొనడానికి ఇంతవరకు ఆయా పార్టీలు తీసుకొన్న చర్యలేమిటని చూస్తే సమాధానం రైతు ఆత్మహత్యల రూపంలో మాత్రమే వినిపిస్తుంది.

తాజాగా యుపిలో 36 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ ప్రకటించారు. అంతకుముందు ఎపి 24 వేల కోట్లు, తెలంగాణ 17 వేల కోట్లు(పూర్తిగా ఇచ్చివేసినట్లు ఇటీవలే కెసిఆర్ ప్రభుత్వం ప్రకటించింది), మహారాష్ట్ర 21వేల కోట్లు, కర్ణాటక 52 వేల కోట్లు, పంజాబ్ 70 వేల కోట్లు. ఇలా..... ఆయా రాష్ట్రాలలో రైతు రుణమాఫీకోసం చర్యలు తీసుకొంటున్నారు. అయినా రైతు ఆత్మహత్యలు తగ్గడం లేదంటే ఆ పథకాల అమలులో ఏదో లోపం ఉన్నదనే కదా అనుకోవాలి! దేశ ప్రజలందరికి అన్నం పెట్టే రైతును ఆదుకోవలసిందే. వారికి తగిన సాయం అందించవలసిందే. ప్రభుత్వాలు ఎంతో ఉదారంగా వారిని అలా ఆదుకొంటున్నామని చెబుతున్నపుడు అధికారిక లెక్కల ప్రకారమే చూసినా ఏటా 12,600కు రైతు ఆత్మహత్యలు ఎలా జరుగుతున్నాయనుకోవాలి? అంటే రోజుకు 34 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్న మాట! అంటే ప్రతి రెండు గంటలకు ముగ్గురు రైతులు బలైపోతున్నారన్న మాట. మరి ఈ విషమపరిస్థితికి ఏ పార్టీ సరైన సమాధానం చెబుతుంది. వాటి హామీలు ఏ గంగలో కలుస్తున్నాయి!

అందుకే కంటితుడుపు చర్యలుగాక సమగ్రాభివృద్ధికోసం పార్టీల నిర్మాణాత్మకమైన చర్యలకు ఉపక్రమిస్తేనే సమాజానికి ఏ కొంతైనా మేలు జరుగుతుందనిపిస్తుంది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ పార్టీ అయినా మేనిఫెస్టో హామీలను అమలు చేయకపోతే దాన్ని శిక్షార్హమైన నేరంగా పరిగణించడమేగాక, అందుకు అవసరమైన చట్టాలను కూడా రూపొందించాలి. అప్పుడే కొంతవరకైనా పరిస్థితి అదుపులోకి వస్తుంది. అలాగే అనుచితమైన 'ఉచిత హామీలు' ఇవ్వకుండా పార్టీలను నిరోధించడం కూడా చాలా అవసరం. ఇందుకు సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్ గట్టి చర్యలు తీసుకోవలసి ఉంటుంది. ఇచ్చిన హామీలకు పార్టీలను జవాబుదారీ చేసే విధంగా చట్టాలు రూపొందిస్తేనే ఆచరణ సాధ్యమైన హామీలను అవి రూపొందించుకోగలుగుతాయి. అలాగే అనుత్పాదక వ్యయాన్ని ప్రోత్సహించే 'ఉచిత హామీలు' ఇవ్వకుండా పార్టీలను కట్టడిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందనిపిస్తుంది. ఓటర్లను ప్రభావితం చేయడమే లక్ష్యంగా హామీలు ఇచ్చే పార్టీలను గుర్తించి వాటి గుర్తింపును రద్దుచేసే చర్యలు ఇసి చేపట్టినప్పుడే కొంతయినా ప్రయోజనం కనిపిస్తుంది. హామీల్లోని హేతుబద్ధతను ఆ పార్టీలు బహిరంగంగా చెప్పగలగడం, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎన్ని అమలయ్యాయో, వాటికి ఎంత ప్రజాధనం ఖర్చయిందో వివరించడం చేయగలగాలి. అప్పుడే మేనిఫెస్టోలు చిత్తుకాగితాల స్థాయి నుంచి ఆదర్శ ప్రణాళికా పత్రాల స్థాయికి ఎదుగుతాయి. నిజంగా ప్రజాశ్రేయస్సుకోరే ఏ పార్టీ అయినా ఓ పది రూపాయలు ఉచితంగా ఇవ్వడంకంటె ఆ పది రూపాయలు సంపాదించుకునే విధంగా ప్రజలకు సరైన మార్గాన్ని చూపగలగాలి. ఉత్పాదక పెంచడంవైపు దృష్టి సారించాలి. ఓటర్లు తెలుసుకోవలసిన విషయమిది.

శత వసంతాల ఉస్మానియా!

చదువుల మాగాణం

OSMANIA UNIVERSITY
100 YEARS
Centenary Celebrations
1917-2017

కవర్ స్టోరీ

వ్యాసం: కందుల శ్రీను
ఉస్మానియా యూనివర్సిటీ వార్త ప్రతినిధి

ఆహ్లాదకరమైన వాతావరణం.. పచ్చని వనాలు దేశ విదేశీ నిర్మాణశైలిని వడపోసుకొని నిర్మించిన అద్భుత కట్టడాలు, కళాశాలలు... రీసెర్చ్ సెంటర్లు.... ఆడిటోరియాలు.. వెరసి చక్కటి ఆకృతి దాల్చిన చదువుల నిలయం. ఎందరో మహానుభావులను తీర్చిదిద్దిన సరస్వతీ నిలయం ఉస్మానియా యూనివర్సిటీ.. ప్రపంచంలో తన ప్రత్యేకతను చాటుతూ శతాబ్ది చరిత్రకు సజీవసాక్ష్యంగా నిలిచింది. 1918లో మొదలైన యూనివర్సిటీ ప్రస్థానం అంచలంచెలుగా మున్ముందుకు సాగుతోంది. దేశ విదేశీ విద్యార్థులను సైతం ఆకర్షిస్తూ తన చదువుల ఒడిలోకి చేర్చుకుంటోంది. ప్రపంచ స్థాయి గుర్తింపు పొందుతూ దేశ వ్యాప్తంగా తన ఒరవడిని కొనసాగిస్తోంది. నాటి నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్యం కోసం ఇక్కడ వందేమాతరం ఉద్యమం తొలిసారిగా పురుడు పోసుకుంది. నాటి నుండి నేటి వరకు ఎన్నో ఉద్యమాలకు నిలయంగా ఉంది. తొలి దశ తెలంగాణ ఉద్యమం నుండి మలి దశ ఉద్యమం వరకు ఉస్మానియా యూనివర్సిటీ గుండెకాయగా నిలిచి తన ప్రత్యేకతను చాటుకుంది. శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో విద్యావటవృక్షం ఉస్మానియా యూనివర్సిటీపై ప్రత్యేక కథనం ఈవారం మీకోసం..

ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన, ఆసియా ఖండంలోనే అతిపెద్దదైన, దేశంలోనే చరిత్రాత్మకంగా పేరు పొందిన ఉస్మానియా యూనివర్సిటీ నూరు వసంతాలపండుగ జరుపుకుంటోంది. ఉర్దూ మీడియంతో మొదలై తెలుగు మీడియంలో కొనసాగి నేడు పూర్తిగా ఇంగ్లీష్ మీడియంలోకి మారిన ఓయూ ప్రపంచీకరణ కాలంలో అంతర్జాతీయ పోటీని తట్టుకునే విధంగా విద్యా విధానాన్ని మార్పు చేసుకుంటూ పరుగెడుతోంది. గతంలో ఉస్మానియా విద్యా పరిశోధన, ప్రమాణాలకు ముఖ్యమైన యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ ఐదు నక్షత్రాల గుర్తింపు గల న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు పొందింది. రాష్ట్రంలో న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు సాధించిన తొలివిశ్వవిద్యాలయం ఉస్మానియానే కావడం విశేషం. అంతేకాకుండా 2010లో దేశ వ్యాప్తంగా 400 యూనివర్సిటీలపై ఇండియా టుడే సర్వే చేయగా టాప్ 10 ర్యాంకు ఓయుకు రావడం గర్వకారణం. కాగా 2011 ఇండియా టుడే నీల్స్ అండ్ గ్రూప్ సర్వేలో టాప్ టెన్ నుండి 7వ ర్యాంకుకు చేరడం మరో విశేషం. ఇటీవల టైమ్స్ హైయర్ ఎడ్యుకేషన్ వారు చేసిన సర్వేలో ఆసియా ఖండంలో యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో గతంలో మాదిరిగానే ఓయు 22వ ర్యాంకును నిలుపుకుంది. 25 దేశాలలో289 ఉన్నత విశ్వ విద్యాలయాలు (వర్సిటీలు) పాల్గొన్న ఈ ర్యాంకింగ్స్‌లో భారత దేశం నుండి 33 ఉత్తమ విశ్వవిద్యాలయాలు గుర్తింపు పొందగా అందులో ఓయు 22వ స్థానం కైవసం చేసుకుంది. దేశంలో 400 యూనివర్సిటీలతో పోటీపడి కేంద్ర ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ నుండి రూ.14 కోట్ల విలువైన డిబిడి ప్రాజెక్టును ఓయు సాధించుకుంది. దేశంలో ఈ ప్రాజెక్టును రెండు యూనివర్సిటీలకే ఇవ్వగా అందులో బెనారస్ హిందూ యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీలు మాత్రమే ఉన్నాయి. అలాగే 9 కోట్ల గ్రాంట్‌ను పర్స్ పేరుతో సైన్స్ డిపార్ట్‌మెంట్ పరిశోధనలకు నాటి కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంజూరు చేసింది. పర్స్ ప్రాజెక్టును దక్కించుకున్న యూనివర్సిటీ రాష్ట్రంలో హెచ్‌సీయూ తర్వాత ఓయు ఒకటి. జెనటిక్స్‌తో పాటు పలు డిపార్ట్‌మెంట్‌లలో విలువైన పరిశోధనలు జరుగుతూ ఇంటర్నేషనల్ రీసెర్చ్ జర్నల్స్ పబ్లికేషన్స్ ఉండడం గమనార్హం. కోట్లాది రూపాయల విలువగల రీసెర్చ్ ప్రాజెక్టును యుజిసి నుండి

నిర్మాణ సౌందర్యానికి నిలువెత్తు ప్రతీక..ఆర్ట్స్ కళాశాల

ఉస్మానియాకు చెందిన వివిధ డిపార్ట్‌మెంట్‌లు ప్రతి ఏటా సాధిస్తున్నాయి. అలాగే డిబిటి ప్రాజెక్టుతో పాటు యుజిసి నుండి 2012లో రూ.50 కోట్ల వ్యయంతో యూనివర్సిటి పొటెన్షియల్ ఫర్ ఎక్స్‌లెన్స్ (యుపిఇ) ప్రాజెక్టుకు ఎంపికై అధునాతన ల్యాబ్‌లను నిర్మించుకొని పరిశోధనలకు మరింత పదునుపెట్టింది.

ఓయు పుట్టుక...పరిణామ వికాసం...

నాటి నైజాం రాజ్యంలో ఉర్దూ భాషాభివృద్ధికిగాను హైదరాబాద్ సంస్థానానికి చెందిన ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1918లో నగరంలో ఉస్మానియా యూనివర్సిటిని సాధించాడు. దేశంలోనే ఉర్దూమీడియంలో మొట్టమొదటి యూనివర్సిటి ఉస్మానియా. తొలుత నగరం నడిబొడ్డున గల గన్‌ఫౌండ్రి ప్రాంతంలో ఇంటర్‌మీడియట్ సాయంకాల కోర్సుతో ప్రారంభమై క్రమంగా పూర్తి స్థాయి కోర్సులతో ఉన్నత విద్యను ప్రారంభించారు. కోర్సులను పెంచి వసతులను కల్పించాలనే ఉద్దేశంతో సువిశాల విస్తీర్ణం గల అరణ్య ప్రాంతం తార్నాకలో దాదాపు 3 వేల ఎకరాల విస్తీర్ణంలో ఓయు క్యాంపస్‌ను ఏర్పాటు చేశారు. కాలక్రమేణా అనేక కారణాల వల్ల క్యాంపస్ విస్తీర్ణం అభివృద్ధి 12 వందల ఎకరాలకు తగ్గింది.

7వ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్

అపురూపం...ఓయూ ఐకాన్ నిర్మాణం...

ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ కాలంలో ఉస్మానియా యూనివర్సిటీ ఐకాన్‌గా నిలిచిన ఆర్ట్స్ కళాశాల నిర్మాణం పురుడు పోసుకుంది. కైరో (ఈజిప్ట్)లోని సుల్తాన్ హసన్ కళాశాలను పోలి ఉంటుంది ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల. ఆర్ట్స్ కళాశాల విస్తీర్ణం 2.5 లక్షల చదరపు అడుగులు. కళాశాలలో అన్ని వైపుల వెలుతురు ప్రసరించేలా నిర్మాణం చేపట్టారు. మొదటి, రెండవ అంతస్తు పూర్తిగా షాబాద్ బండలతో నిర్మించారు. సెక్యులర్ భావాలు ప్రతిబింబించేలా ఈ కట్టడాలు ఉన్నాయని పలువురు అభినందిస్తారు. హిందు దేవాలయం నిర్మాణాన్ని పోలి ఉండే సరేసానికి, ఉస్మాన్ షాహి, మధ్యఇస్లాం, అరబిక్, మారిస్‌తో పాటు గోతిక్‌శైలిలో నిర్మాణం జరిగింది. ముఖద్వారానికి ఇరువైపుల ఉన్న రెండు పొడవైన స్తంభాలను చూస్తే చూపరులు ఆశ్చర్యపోవాల్సిందే. వీటి మధ్యపెద్ద ఆర్చ్ ఉంటుంది.

7వ నిజాం కాలంలో...

డోమ్ నిర్మాణాన్ని డబుల్ డెక్ నిర్మాణంగా చెబుతారు. మొదటి డెక్ 16 కిటికీలు, రెండవ డెక్ మొదటి డెక్‌ను కలిపేవిధంగా మరో 16 కిటికీలు ఉంటాయి. ఒకదాని నుండి వెలుతురు మరొకదానికి ప్రసరించేలా ఈ నిర్మాణం జరిగింది. భవన నిర్మాణంలో అవసరమైన చోట్ల అద్భుత షాండ్లియర్‌లను వాడి అందాన్ని మరింత ఇనుమడింప చేశారు.

దేశంలోనే ఏడవ ప్రాచీన విశ్వవిద్యాలయం....

1918లో ఉర్దూ మీడియంలో కేవలం 225 మంది విద్యార్థులతో తన ప్రస్థానం ప్రారంభించిన ఉస్మానియా యూనివర్సిటీ నేడు సుమారు 6 లక్షల మంది విద్యార్థులు, 60 డిపార్ట్‌మెంట్‌లు, 12 ఫ్యాకల్టీలతో పాటు 695 అనబంధ కళాశాలలను కలిగి ఉన్న ఘనత సాధించింది. ఈ సంఖ్య ఆసియా ఖండంలో ఉన్న యూనివర్సిటీల్లో అత్యధికం. ఓయూ 60 వేల కి.మీ. పరిధిలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు కోట్ల జనాభాకు ప్రాతినిధ్యం కలిగి, ఉన్నత విద్యను ప్రసాదిస్తోంది. పరిశోధనలు చేయడానికి సలహాలు ఇవ్వడానికి సుమారు 20 ప్రత్యేక కేంద్రాలు యూనివర్సిటి పరిధిలో పని చేస్తున్నాయి. ఉస్మానియా యూనివర్సిటీకి తొలి వైస్ ఛాన్స్‌లర్‌గా సాధర్ యార్‌జంగ్ పని చేయగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత 2016లో ప్రస్తుత ఓయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న సిరందాస్ రామచంద్రం వైస్‌ఛాన్స్‌లర్‌గా నియమితులయ్యారు. దేశంలోనే 7వ పురాతన విశ్వవిద్యాలయం, హైదరాబాద్ (తెలంగాణ రాష్ట్రం) లో తొలి విశ్వవిద్యాలయం ఉస్మానియానే. భారతీయ భాషల్లో ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సులను ప్రారంభించింది ఉస్మానియానే.

శతాబ్ది చరిత్ర....

మాజీ ప్రధాని పివి నరసింహా రావు, ప్రముఖ చిత్ర దర్శకుడు శ్యాం బెనగల్, రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ వైవి.రెడ్డి, కేంద్ర మాజీ మంత్రులు శివరాజ్‌పాటిల్, జైపాల్‌రెడ్డి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎం. కిరణ్‌కుమార్ రెడ్డి, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ధరమ్‌సింగ్, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చెన్నా రెడ్డి, భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజారుద్దీన్, మహారాష్ట్ర

గవర్నర్ విద్యా సాగర్‌రావు, రాష్ట్ర మాజీమంత్రి ఇంద్రారెడ్డి, మోత్కుపల్లి నర్సింహులు, మాజీ సీపీఎం రాష్ట్ర శాసనసభ పక్షనేత నోముల నర్సింహయ్య, ప్రజా గాయకుడు గద్దర్, పత్రికా సంపాదకులు, ఉద్యమాల రాష్ట్ర జాతీయ స్థాయి నాయకులు, నేటి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ డా. పిడమర్తి రవి, పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌తోపాటు హైదరాబాద్ నగర మేయర్ బొంతు రామ్మోహన్‌లు, రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు డా.ఆంజనేయులు గౌడ్ మొదలైనవారెందరినో అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీకి ఉంది. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఎందరో పారిశ్రామికవేత్తలను, ఐఎఎస్, ఐపిఎస్‌లను ఇలా మరెందరినో ఉస్మానియా యూనివర్సిటీ సమాజ సేవకు అందించింది.

పరిశోధన ప్రాజెక్టులు...ఓయు ప్రతిష్టకు ప్రతీకలు..

ఉస్మానియాయూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యను అందించడంతో పాటు అనేక పరిశోధనల ప్రాజెక్టులకు నిలయంగా ఉంది. ఇందులో ఇంజనీరింగ్, టెక్నాలజీ విద్యాభివృద్ధి కోసం ప్రపంచ బ్యాంకు టెప్‌విప్ పేరుతో ఓయూ ఇంజనీరింగ్ కళాశాలకు 23 కోట్ల నిధులను అందించిన ఘనత ఉంది. నెదర్లాండ్ ప్రభుత్వ సహకారంతో ఓయు బాటనీ డిపార్ట్‌మెంట్ సీనియర్ ప్రొ. జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఔషధ మొక్కల పెంపకం. మందుల తయారీ పరిశోధనలు చేపట్టారు. జీవశాస్త్రంగా వస్తువులు కల్పించుకొని పరిశోధనలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం బయోటెక్నాలజీ శాఖ రూ.14 కోట్ల డిబిటి ప్రాజెక్టును ఓయుకు అందించగా 10 కోట్లతో అరుదైన సైన్స్ జీవశాస్త్రాల ల్యాబ్‌ను, సెంట్రల్ ఫెసిలిటి బిల్డింగ్‌లో ఏర్పాటు చేసి ప్రొఫెసర్లకు, పరిశోధన విద్యార్థులు అందుబాటులో తెచ్చారు. ఈ ల్యాబ్ రాష్ట్రంలో ఉన్న హెచ్‌సీయూలో తప్ప మరే యూనివర్సిటీలో లేదు.

అత్యాధునిక పరిజ్ఞానంతో సెంట్రల్ ఫెసిలిటీస్‌భవనం...

అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునిక సౌకర్యాలను విద్యార్థులకు, పరిశోధకులకు అందించడానికి ఓయూ క్యాంపస్‌లో సెంట్రల్ ఫెసిలిటి బిల్డింగ్‌ను నిర్మించారు. ఇందులో సైన్స్‌ల్యాబ్, కాంపిటిటివ్ ఎగ్జామినేషన్స్ లైబ్రరీ, రీడింగ్ రూమ్స్‌ను ప్రపంచంలో ఎక్కడ నుండైనా క్లాసులు వినడానికి... చెప్పడానికి ఈ క్లాస్‌రూంలు, ఆధునిక హంగులతో ఆడిటోరియం, కంప్యూటర్ ల్యాబ్స్, లాంగ్వేజ్‌ల్యాబ్స్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రెయినింగ్ సెంటర్, ప్లేస్‌మెంట్ సెల్, కాన్ఫరెన్స్‌రూం ఏర్పాటు చేశారు.

యూనివర్సిటీ- ఇండస్ట్రీహబ్....

పరిశ్రమలతో కలిసి పరిశోధనలు కొనసాగించడం ఇక్కడ చదువుతున్న విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఉస్మానియా యూనివర్సిటీ విశేషంగా కృషి చేస్తోంది. యూనివర్సిటి-ఇండస్ట్రీ హబ్‌పేరుతో బహుళజాతి కంపెనీలు, వివిధ పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థలు, విదేశీ యూనివర్సిటీలతో అవగాహన ఒప్పందాలు (ఎంఒయూ) కుదుర్చుకొని ఓయు ముందుకు సాగుతోంది. ప్రధానంగా ఇంజనీరింగ్ విభాగంలో వివిధ డిపార్టుమెంట్లలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో వందకు వందశాతం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. కోర్సు పూర్తికాక ముందే విద్యార్థులకు నగరంతో పాటు ఇతర ప్రాంతాలలో సైతం వివిధ బహుళజాతి సాఫ్ట్‌వేర్ కంపెనీలు కాంపస్ సెలక్షన్స్ పెట్టి ఆఫర్స్ ఇస్తున్నాయి.

ఇంతింతై..వటుడింతై రీతి ఓయూ విస్తరణ..

* 1918లో మొదటి సారిగా ఉర్దూ మీడియంతో ప్రారంభమైన యూనివర్సిటీ
* 1924లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కోఠి ఉమెన్స్ కళాశాల ప్రారంభం
* 1927లో వైద్యవిద్య ప్రారంభం
* 1928లో ఎడ్యుకేషన్ కళాశాల ప్రారంభం
* 1929లో ఓయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభం
* 1942లో వాణిజ్యశాస్త్ర విభాగం ఏర్పాటు
* 1946లో వ్యవసాయం, పశువైద్య కోర్సు
* 1948 నిజాం కళాశాల ఓయూకు అనుబంధంగా మార్పు
* 1950 సాయంత్రం తరగతులు ప్రారంభం
* 1959లో ఆస్ట్రానమీ విభాగం ప్రారంభం
* 1962లో జర్నలిజం కోర్సు ప్రారంభం
* 1976లో కొత్తగూడెంలో మైనింగ్ కళాశాల ప్రారంభం
* 1997లో మహిళా అధ్యయన కేంద్రం ప్రారంభం
* 2003లో పిజి కోర్సులలో సెమిస్టర్ విధానం ప్రారంభం
* 2011లో సిబిసిఎస్ (సిలబస్) విధానం ప్రారంభం

యూనివర్సిటీ అనుబంధ కళాశాలలు....

* 421 ఓయూ అనుబంధ కళాశాలలుగా ఉన్నాయి.
* 10 ఓయూ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలలు
* 79 ఓయూ అనుబంధ బిఇడి కళాశాలలు
* 129 ఓయూ అనుబంధ మేనేజ్‌మెంట్ కళాశాలలు
* 22 ఎంసీఏ కోర్సులు అందించేవి
* 15 ఫార్మసీ కళాశాలలు
* 19 హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలు
* 02 హాస్పిటల్ మేనేజ్‌మెంట్ కోర్సులు అందించేవి ఉన్నాయి.

కాలానుగుణంగా కోర్సులు...

మారుతున్న కాలానికి అనుగుణంగా సమాజ అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు కొత్త కోర్సులను ప్రారంభిస్తోంది ఓయూ. దేశంలోనే తొలిసారిగా 1962లో జర్నలిజం కోర్సును, 1978లో లైబ్రరీ సైన్స్‌కోర్సు, 1982లో బయోమెడికల్ ఇంజనీరింగ్ కోర్సు, 1991 అప్లైడ్ జియోకెమిస్ట్రి, 1997లో ఎన్విరాన్‌మెంట్‌సైన్స్, 1998లో కంప్యూటర్ సైన్స్, ఫోరెన్సిక్‌సైన్స్, 2001లో ఎంకామ్ (ఐఎస్)తోపాటు ఈ-కామర్స్, బయోఇన్‌ఫర్మేషన్, 2001లోఫైనాన్స్ అండ్ కంట్రోల్‌కోర్సు, లా లో పీజీ డిప్లొమాకోర్సులు ఇంకా ఆస్పత్రి మేనేజ్‌మెంట్, క్రిమినాలజీ అండ్ అడ్మినిస్ట్రేషన్ కోర్సులతో పాటు 2016లో బికాంలో సీబీసీఎస్ సిలబస్‌లను ప్రవేశపెట్టింది. ఇలా అన్ని రకాల కోర్సులను విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చింది.

పూర్వ విద్యార్థుల సంఘం ఆవిర్భావం...

ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌తో పాటు అనుబంధ కళాశాలలో చదివి వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలను పొందిన వారు ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల అసోషియేషన్‌ను ఏర్పాటుచేశారు. ఏటా వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సంఘం సభ్యులుగా ఎంపీలు, మంత్రులు, పారిశ్రామికులు ఉన్నారు. రూ.కోటితో పూర్వవిద్యార్థుల అతిథిగృహం నిర్మించాలని, మెరిట్ విద్యార్థులకు బంగారు పథకాలను అందజేయాలని, స్కాలర్‌షిప్‌లను ఇవ్వాలని నిర్ణయించారు. శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో రాష్ట్రంలో వెనకబడిన గ్రామాలను ఎంపిక చేసి వాటిని దత్తత తీసుకోవాలని నిర్ణయించి సమాజ సేవలో భాగస్వాములు అవుతున్నారు.

ఏడాదంతా శతాబ్ది ఉత్సవ స్ఫూర్తి...

ఓయూ వైస్ ఛాన్స్‌లర్
ప్రొ.రామచంద్రం

ఉస్మానియా యూనివర్సిటీ వంద సంవత్సరాలు పూర్తిచేసుకొని, చరిత్రలో మరోమైలు రాయి దాటింది. వంద సంవత్సరాల సుదీర్ఘకాలంలో ఉన్నత విద్యను విశ్వ వ్యాపితం చేస్తూ తెలంగాణలోని పల్లెల్లో ఉన్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందించింది. ఉస్మానియా యూనివర్సిటీ ఈ ప్రపంచానికి వివిధ రంగాలలో నిష్ణాతులైన శాస్త్ర సాంకేతిక నిపుణులను, పారిశ్రామిక వేత్తలను, కవులను, కళాశాల కారులను, ఇంజనీర్సును, డాక్టర్స్‌ను, ఐఏ ఎస్, ఐపిఎస్‌లను, రాజకీయనాయకులు అందించింది. నాటి ప్రధాని పివి నరసింహారావు నుండి నేటి తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్ర శేఖర్ రావు వరకు అందించిన ఘనత, చరిత ఓయూది. నేడు ఓయూ విద్యను అభ్యసించిన అనేకమంది ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలలో క్రియాశీలక స్థాయిల్లో పనిచేస్తున్నారు. ప్రభుత్వం ఓయూ శతాబ్ది ఉత్సవాలకు రూ.200 కోట్లు కేటాయించడం హర్షణీయం. శతాబ్ది ఉత్సవాలు సంవత్సర కాలం ఉంటాయి. ఈ సంవత్సర కాలంలో ఓయూలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతాం. ప్రధానంగా నూతన హాస్టల్ భవనాలు, పైలాన్, అడ్మినిస్ట్రేషన్ భవనాలతో పాటు అనేక అధునాతన పరిశోధనా కేంద్రాలను నిర్మిస్తాం. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రిసెర్చ్ సెంటర్, సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్, స్కిల్ డెవెలప్‌మెంట్ సెంటర్, సోలార్ పవర్ స్టేషన్, బయోడైవర్సిటీ పార్క్‌లను పూర్తిగా సంవత్సర కాలంలో ఉత్సవాలలో భాగంగా నిర్మిస్తాం. 26న రాష్ట్రపతి చేతుల మీదుగా హాస్టల్ భవనాలకు, పైలాన్, అడ్మినిస్ట్రేషన్ భవనాలకు శంకుస్థాపన చేస్తాం. వంద సంవత్సరాల ఓయూ సావనీర్లు మూడు భాషలలో విడుదల చేయబోతున్నాం. ఇంగ్లీష్‌లో -రిఫ్లికేషన్స్, తెలుగులో- వందేళ్ల ఉస్మానియా, ఉర్దూలో- సాదీగర్ పేరుతో పుస్తకాలు విడుదలవుతాయి. 27న ది రోల్ ఆఫ్ ఉస్మానియా ఇన్ తెలంగాణ నేషనల్ బిల్డింగ్ అనే అంశం పైన సెమినార్, నోబెల్ ప్రైజ్ గ్రహీతచే ప్రసంగం, ఇస్రో ఛైర్మన్ కిరణ్‌కుమార్‌చే లెక్చర్, పూర్వ విద్యార్థుల సమ్మేళనంను మహారాష్ట్ర, తమిళనాడు గవర్నర్ విద్యాసాగర్‌రావు ప్రారంభిస్తారు. 28న విజన్ ఆఫ్ ఓయూ అనే అంశంపైన ప్యానెల్ డిస్కషన్ ఉంటుంది. ఈ ఉత్సవాలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు ఫ్యాకల్టి, ఉద్యోగులు, విద్యార్థులు సమిష్టిగా పని చేయాలి. ఉత్సవాలను ప్రపంచమంతా చూస్తుంది.. అందరూ సహకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలి. ఉత్సవాలలో ఎవరైనా తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉత్సవాలకు భంగం కల్గిస్తే వారే అపకీర్తి పాలవుతారు. ■

ఖ్యాతిని విశ్వవ్యాపితం చేయాలి...

ఉస్మానియా మాజీ విసి
ప్రొ.సత్యనారాయణ
బాసర ఐఐటి ఛైర్మన్

ఉస్మానియా యూనివర్సిటీతో నాకు సుదీర్ఘ అనుబంధం ఉన్నది. డిగ్రీ, పిజి, పిహెచ్‌డీ ఓయూలోనే పూర్తి అయింది. ఓయూలో 1983లో కెమిస్ట్రీ డిపార్టుమెంట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, అసోసియేట్ ప్రొఫెసర్‌గా, ప్రొఫెసర్‌గా వివిధ విభాగాల్లో కీలక బాధ్యతలు చేపట్టి 2015లో ఉద్యోగ విరమణ పొందాను. ఉస్మానియా యూనివర్సిటీకి ప్రపంచవ్యాప్తంగా అనేక మందికి ఉన్నత విద్యను బోధించిన, వివిధ రంగాలలో నిష్ణాతులను అందించిన ఘనత ఉన్నది. మొదటగా నా ప్రస్థానం నిజాం కళాశాలలో ప్రారంభమై అదే కళాశాలకు మూడున్నర సంవత్సరాలు ప్రిన్సిపాల్‌గా, మూడున్నర సంవత్సరాలు పిజి అడ్మిషన్ డైరెక్టర్‌గా ఉండి నిజాం కళాశాలను అన్ని రకాలుగా అభివృద్ధిచెందటానికి చేసిన కృషి..ఆ అనుభూతి పరువలేనిది. విద్యార్థులకు హాస్టల్ భవనం, నిజాం సెంట్రల్ బిల్డింగ్, 15 క్లాస్ రూమ్‌లు, బాక్సింగ్ హాల్, యుజిసి సహకారంతో 3 ల్యాబ్‌లు, కాన్ఫరెన్స్ హాల్, గ్రీనరీని అభివృద్ధి కృషి చేశాం. 2009-2011 వరకు ఐఐటి రాజీవ్‌గాంధీ యూనివర్సిటీకి రిజిస్ట్రార్‌గా భాద్యతలు చేపట్టాను. అటుతర్వాత ఓయూ కేంద్రంగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉధృతంగా ఉన్నపుడు 2011 జులై ఓయు వైస్ ఛాన్స్‌లర్‌గా బాధ్యతులు చేపట్టి ఒక పక్క ఉద్యమం.. మరోపక్క అకడమిక్‌ను ఎక్కడా తగ్గకుండా విద్యార్థులతో సత్సంబంధాలు నెలకొల్పుకొని ఆ విద్యా సంవత్సరాలలో పరీక్షలు, పాఠాలు నిర్వహించి విజయవంతంగా పూర్తి చేశాం. విద్యార్థులకు కనీస వసతులైన హాస్టల్ భవనాలను నిర్మించాము. ప్రధానంగా 2012లో యుజిసి నుంచి రూ.50 కోట్ల యుపిఇ ప్రాజెక్టు రావడం అన్ని డిపార్టుమెంట్‌లలో పరిశోధనకు మరింత ఊతమిచ్చినట్లు అయింది. అధునాతన ల్యాబ్‌లను, యుపిఇ స్టేటస్ రావడంతో నాన్ నెట్ ఫెల్లోషిప్ కూడి వచ్చి నేటికీ విద్యార్థులకు ఎంతో తోడ్పాటును అందిస్తోంది. అనేక మైలురాళ్లను దాటి చరిత్రలో యూనివర్సిటీ అకాడమిక్‌ను మరింత పెపొందించేదుకు 2012-2013 సంవత్సరంలో 180 టీచింగ్ పోస్టులను వేసి ఖాళీలను నింపాము. ఈ తరుణంలో ఓయుతో ఉన్న సంబంధాన్ని ఏ విద్యార్థీ తన జీవితంలో మరువలేడు. ఉస్మానియా యూనివర్సిటీ వంద సంవత్సరాలు పూర్తిచేసుకుంటూ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోవడం చరిత్రాత్మకం. శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై వర్సిటీ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేయాలి. ■

రాష్ట్రపతి, ప్రధాని రాక అభివృద్ధికి నాంది..

ఓయు రిజిస్ట్రార్ ప్రొ. గోపాల్‌రెడ్డి

దేశంలో 7వ అతిపెద్ద విశ్వ విద్యాలయాలలో ఉస్మానియా యూనివర్సిటీ ఒకటి.12 ఫాకల్టీస్, 53 డిపార్టుమెంట్స్‌తో హైదరా బాద్‌లో 5 అనుబంధ కళాశాల లతోకొనసాగుతోంది. జిల్లా స్థాయిలో పిజి సెంటర్లు, ఫ్యాకల్టీతో పాటు పరిశోధనా కేంద్రాలు రాణిస్తున్నా యి. జాపాల్ రంగాపూర్ అబ్జర్వేటరీతో పాటు బేగంపేటలో జెనిటిక్స్ రిఫరెన్స్ హాస్పిటల్ ఉన్నది. ప్రస్తుతం ఓయుకు 800 అఫిలియేటెడ్ కళాశాలలతో అతి పెద్ద యూనివర్సిటీగా గుర్తింపు ఉన్నది. అనేకమంది మేధావులను, రాజకీయవేత్తలను, శాస్త్రవేత్తలను, ఇంజనీర్లను, న్యాయ నిపుణులను ఈ దేశానికి, రాష్ట్రానికి అందించిన ఘనత ఓయుది. ఈ క్రమంలో 100 సంవత్సరాలను పూర్తి చేసుకొని ముందుకు సాగుతోంది. ఏప్రిల్ 26 నుండి సంవత్సర కాలంపాటు వేడుకలు కొనసాగుతాయి. ఈనెల 26, 27, 28 తేదీలలో ప్రారంభ వేడుకలు జరుగుతాయి. భారత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ప్రారంభ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి కె చంద్ర శేఖర్‌రావు, ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, రాజ్యసభ సభ్యులు కె కేశవరావుతో పాటు అనేకమంది ప్రముఖులు హాజరు కావడంతో దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు ప్రభుత్వంతో పాటు యూనివర్సిటీ పూర్తిస్థాయిలో సిద్ధంచేసింది. సంవత్సర కాలంలో అన్ని డిపార్టుమెంట్‌లలో జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, కాన్ఫరెన్సులు, స్పోర్ట్స్ మీట్స్, సాంస్కృతిక సమావేశాలు నిర్వహిస్తాము. ప్రధానంగా ఓయు వంద సంవత్సరాలు పూర్తిచేసు కున్న తరుణంలో జనవరి 3-7 వరకు ఆలిండియా సైన్స్ కాంగ్రెస్‌ను కూడా యూనివర్సిటీ నిర్వహించనుంది. ఈ సెంటినరీ సంవత్సరం లోనే రాష్ట్రపతి, ప్రధాన మంత్రి నరేంద్రమోడి సందర్శించడం ఓయూ అభివృద్ధికి మరింత తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

పేద విద్యార్థులకు జ్ఞాన ప్రదాత...

ఓఎస్‌డి ప్రొ.లింబాద్రి

ఉస్మానియా యూనివర్సిటీ దేశంలోనే అతిపెద్ద విశ్వవిద్యాలయం. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యను అందిస్తున్న ఎందరికో ఉన్నత అవకాశాలు కల్పిస్తున్న జ్ఞాన నిధి ఓయు. మొదటి తరంలో ఉన్నత విద్యను హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ఉన్న ఉన్నత వర్గాల వారు మాత్రమే అధికశాతం విద్యను అభ్యసించేవారు.రానురాను గ్రామీణ ప్రాంత పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్న కల్పతరువుగా మారింది. ఈ క్రమంలో యూనివర్సిటీ వంద సంవత్సరాలు పూర్తిచేసుకోవడం అభినంద నీయం. ఈ వంద సంవత్సరాలను పురస్క రించుకొని గ్రామీణ ప్రాంతాలలో మొదటి తరంనుండి ఉన్నత విద్యను అభ్యసించిన వారు భవిష్యత్ తరాలకు మరో 100 సంవత్సరాలకు సరిపోయే విధంగా విద్యా ప్రమాణాలను మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉంది. ఓయు ఉత్సవాలలో పనిచేయడం ప్రతి ఒక్కరికి మరిచిపోలేని అనుభూతిని ఇస్తుంది. ఈ క్రమంలో అందులో అందరూ భాగస్వామ్యులు కావాలి. ఉత్సవాల సందర్భంగా సంవత్సర కాలంలో మౌలిక వసతులు, మెరుగైన పరిశోధన కేంద్రాలు, క్వాలిటీ ఎడ్యుకేషన్‌ను భవిష్యత్ తరాలకు అందించాలి. బంగారు తెలంగాణలో ఓయు భాగస్వామ్యం ఉన్నది. ఆనాడే నిజాం 100 సంవత్సరాలకు సరిపోయే విజన్‌ను తయారు చేశారు. నేడు ఓయు నుండి ఈ సమాజానికి ఇంకా అనేక మంది రాజకీయ నాయకులు, ఆర్థిక వేత్తలు, ఆఫీసర్లు కావాలి, మరో వంద సంవత్సరాలకు సరి పోయే విజన్‌ను తయారు చేయాలి. విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు అభివృద్ధికి కృషి చేయాలి.

విద్యార్థిగా..అధ్యాపకునిగా ఎనలేని అనుబంధం..

యూనివర్సిటీలో విద్యార్థిగా, అధ్యాపకునిగా ఓయుతో విడదీయ రాని అనుబంధం ఉన్నది.యూనివర్సిటీలో నేను విద్యార్థిగా ఉన్నప్పుడు ఉన్న వసతులు, సౌకర్యాలు చాలా తక్కువ, నూతన పరిశోధనలకు అడ్వాన్స్‌డ్ ఎక్విప్‌మెంట్స్ లేవు.. నాడు ఎన్‌జిఆర్‌ఐ, ఐఐసీటీ పైనే ఆధారపడే వాళ్లం. కానీ నేడు ఓయులో అలాంటి పరిస్థితులు లేవు. అకడమిక్‌తో పాటు రీసెర్చ్ అవుట్‌పుట్ ఉండడంతో అదే నేడు ఓయుకు పునాదులు వేసింది. ఆ తరుణంలో నూతన ల్యాబుల నిర్మాణా నికి కసరత్తు మొదలైంది. రీసెర్చ్‌లో గుర్తింపు రావడానికి ప్రతి డిపార్టుమెంట్ లో ఫ్యాకల్టీ ఉండేది. ఆ క్రమంలో అన్ని రకాల స్పెషలైజేషన్స్‌ను అభివృద్ధి చేశారు. ప్రధానంగా సైన్స్ కళాశాలలో వివిధ రకాల రీసెర్చ్ ప్రాజెక్టులు వచ్చాయి. డిఎస్‌టి ప్రాజెక్టుతో పాటు యుజిసి నుండి డీన్ అకడమిక్ ఎనర్జీ (డిఎఇ) ఫ్యాకల్టీ ఆధారంగా ఇవి ఇచ్చేవారు. ఇవి పరిశోధనలకు ఎంతో దోహదపడ్డాయి. అలాగే మంచి స్పెషలైజేషన్స్ రీసెర్చ్ పబ్లికేషన్స్ వచ్చాయి. ఇలాంటి రీసెర్చులతో ఓయుకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారు. రీసెర్చ్ అవుట్‌పుట్ ద్వారానే నాడు యూజిసి అందించే యూనివర్సిటీ పొటెన్షియల్ ఫర్ ఎక్స్‌లెన్స్ (యుపిఇ) రావడం జరిగింది. దీంతో నూతన పరిశోధనలకు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. నేడు ఓయు కొంత దయనీయ పరిస్థితిలో ఉంది. నాడు పూర్తిస్థాయిలో ఫ్యాకల్టీలు ఉండడం నేడు పూర్తిగా ఖాళీ అయ్యే పరిస్థితి రావడం జరుగుతోంది. త్వరిత గతిన రిక్రూట్‌మెంట్ చేపట్టకపోతే భవిష్యత్ ఉన్నత విద్య, పరిశోధనలు కుంటుపడే పరిస్థితి దాపురిస్తుంది.

సైన్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ప్రొ.వెంకటయోగి సుదర్శన్ (యు జిసి బిఎస్‌ఆర్ నేషనల్ కమిటీ సభ్యులు)

అభివృద్ధి బాధ్యత అందరిపై ఉంది..

శతాబ్ధి ఉత్సవాలలో ఆలిండియా యూని వర్సిటీస్ (వైస్‌ఛాన్స్‌లర్స్) ఉపకులపతుల కన్వీనర్స్‌గా ప్రొ. విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రొ. క్రిష్ణా రావులతో పాటు కాన్ఫరెన్సుకు కన్వీనర్‌గా వ్యవహరించడం గర్వ కారణంగా ఉంది. దేశవ్యాప్తంగా 200 మంది ఉపకులపతులు 27, 28 తేదిలలో కాన్ఫరెన్స్‌లో పాల్గొంటా రు. భారతదేశంలో ఉన్నత విద్య, ఫ్యాకల్టీ ఫండింగ్ అండ్ ఫ్రీడమ్ అనే మూడు అంశాలపై రెండు రోజులు సమావేశంలో నిష్ణాతులైన మేధావులు, జాతీయస్థాయిలో ఉపకులపతులు మాట్లాడతారు.

రీజనల్ సెంటర్ ఫర్ అర్బన్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ డైరెక్టర్ ప్రొ.వై పార్థసారథి

సమస్యల విషయానికి వస్తే.. సిబ్బంది, అధ్యాపకులు, నిధుల కొరత ఒకవైపు, అంతర్జాతీయ స్థాయి ర్యాంకింగ్ అందిపుచ్చుకోడానికి, అంతర్జాతీయ స్థాయి పరిశోధనాపత్రాల ప్రచురణలకు అవసరమైన సదుపాయాలు ఓయు సెంటినరీ వేళ మెరుగు పర్చుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నది.

ఆ గొప్ప రోజులు గుర్తుకొస్తున్నాయి...సినారె

ఉస్మానియా విశ్వవిద్యాలయం సమున్నతమైన విద్యాసంస్థ. ఇందులో మొదట ఉర్దూ మీడియంలో బోధన జరిగేది. నాకు బాగా గుర్తు- మా ఊరు హనుమాజీపేట వేములవాడ సమీపంలో అప్పుడు సిరిసిల్ల తాలూకాలో ఉండేది. ఖాన్గీబడిలో ప్రాథమిక, సిరిసిల్లాలో మాధ్యమిక విద్య పూర్తిచేసి కరీంనగర్‌లో ఉన్నత పాఠశాల విద్య పూర్తిచేసి నాను. ఆ తర్వాత ఇప్పటి తిలక్‌రోడ్ (ఆబిడ్స్)లో 'రెడ్డి హాస్టల్' ఎదురుగావున్న స్థలంలో అప్పట్లో చాదర్‌ఘాట్ కాలేజీ ఉండేది. నా ఇంటర్మీడియట్ అక్కడ చదివాను. 1952లో ఉర్దూ మాధ్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బిఏ చదివాను. ఇంగ్లీషు మాధ్యమమైతే ఇబ్బందిపడేవాడ్నేమో! మొదట్నుంచీ ఉర్దూ మాధ్యమంలోనే విద్యాభ్యాసం జరిగింది కాబట్టి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బిఏ ఉర్దూ మీడియంలో విద్యాభ్యాసం సాఫీగా సాగింది. తర్వాత ఎంఎ తెలుగు కూడా అక్కడే చదివాను. బిఏ రెండో సంవత్సరం వచ్చేటప్పటికే కవిత్వం రాస్తున్నాను. ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల సంచిక 'శోభకు సంపాదకత్వం వహించాను. 'రోబిన్', 'సింహేంద్ర' అనే పేర్లతో నా రచనలు ప్రచురితమయ్యాయి. 1954లో ఎంఎ తెలుగులో ఉన్నాను. నా గురువులు ఆచార్య గోపాలకృష్ణారావు, పల్లా దుర్గయ్య, దివాకర్ల వెంకటావధాని. 'సినీకవి' అనే నాటికరాసి అందులో మకరందమూర్తి అనే పాత్ర ధరించడంతోపాటు దర్శకత్వం కూడా వహించాను. బహుమతీ అందుకొన్నాను. ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి సమితికి కార్యదర్శిగా కూడా ఉన్నాను. అప్పుడే నాకు అగ్రజుడు దాశరథితో సాన్నిహిత్యం ఏర్పడింది. 1954లో విద్యార్థి దశలోనే కొంతకాలం సికిందరాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో తాత్కాలిక అధ్యాపకునిగా ఉన్నాను. 1955లో ఎంఎ పూర్తికాగానే లెక్చరర్ అయ్యాను. 1958-59లో నిజాం కళాశాల లెక్చరర్‌గా ఉంటూ దేవులపల్లి కృష్ణశాస్త్రి సలహాతో ఖండవల్లి లక్ష్మీరంజనం పర్యవేక్షణలో 'ఆధునికాంధ్ర కవిత్వము- సంప్రదాయములు-ప్రయోగములు' అనే అంశంపై పిహెచ్.డి చేశాను. 1962లో పరిశోధన పూర్తయ్యింది. 1963లో ఆర్ట్స్ కళాశాలలో తెలుగుశాఖలో ప్రవేశించాను. లెక్చరర్‌గా, రీడర్‌గాచేసి 1976లో ప్రొఫెసర్ అయ్యాను. 1962లోనే 'గులేబకావళికథ' ద్వారా సినీగీత రచనారంగంలో ప్రవేశించాను.

జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డా.సినారె

అప్పటి సంఘటన ఒకటి గుర్తొస్తుంది. పింగళి జగన్మోహన్‌రెడ్డి వైస్ ఛాన్సలర్‌గా ఉన్నారు. ఆయన ఎప్పుడో ఎవరితోనో అన్నారు 'నారాయణ రెడ్డి సినిమా పాటలు రాస్తారా, పాఠాలు చెప్తారా కనుక్కోండి!' అని. నేనన్నాను 'నేను పాటలు రాస్తాను, పాఠాలూ చెప్తాను' వి.సి.కి చెప్పండి అని. వేసవి సెలవుల్లోనూ, రెండో శనివారం, ఆదివారం, ఇతర సెలవుల్లో మద్రాసువెళ్లి పాటలు రాసి వచ్చేవాడ్ని. అత్యవసరమైతే సాధారణ సెలవు (క్యాజువల్ లీవ్) పెట్టేవాడ్ని. అంతేగాని విశ్వ విద్యాలయంలో పాఠాలు చెప్పే సమయాన్ని ఎన్నడూ విడిచిపెట్టలేదు. క్రమశిక్షణను పాటించడం నాకు మొదటినుంచీ ఉంది. సరిగ్గా పీరియడ్ అయ్యేటప్పటికి తరగతికి వెళ్లడం, నా సమయాన్నంతటినీ వినియోగించుకోవడం, తిరిగి స్టాఫ్‌రూముకు రావడం నా పద్ధతిగా ఉండేది. మా గురువు దివాకర్ల వెంకటావధాని నా పీరియడ్‌కంటే ముందు పాఠం చెబితే ఆయన ఎప్పుడైనా కొద్దిగా వేళను అతిక్రమించితే నేను గుమ్మం ముందుండేవాడ్ని. 1981లో అప్పటి ముఖ్యమంత్రి నన్ను అధికార భాషాసంఘం అధ్యక్షుడిగా నియమించేవరకు ఉస్మానియా విశ్వవిద్యాలయంతో, తెలుగుశాఖతో ఆత్మీయమైన అనుబంధం కొనసాగింది. నాకు పాఠం చెప్పడం ఇష్టం. అందుకు సర్వదా సిద్ధమైపోయేవాడ్ని. ప్రాచీన, ఆధునిక సాహిత్యం రెండూ బోధించాను. పాఠాలెలా ఉండేవో నేను చెప్పకోకూడదు నా పాఠాలు విన్న విద్యార్థులు చెప్పాలి. 1950 ప్రాంతంనుంచి 1981 వరకు విద్యార్థిగా, ఆచార్యునిగా అవిచ్ఛిన్నమైన అనుబంధం నాకు ఉస్మానియా విశ్వవిద్యాలయంతో ఉంది. నేటికీ ఆ జ్ఞాపకాలు నను వీడడం లేదు. శతజయంతి జరుపుకుంటున్న వేళ నా జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ నాకు విద్యనేర్పి, అధ్యాపకుడ్ని చేసి నా ఉన్నతిని మౌనంగా వీక్షిస్తూ ఆశీస్సులు పలికిన ఉస్మానియా విశ్వవిద్యాలయానికి జోహార్లు పలుకుతున్నాను. విద్యార్థి దశలో 'ఏ హాస్టల్'లో ఉన్నప్పుడు ఆదరించి అన్నంపెట్టిన రోజుల్ని గుర్తుచేసుకుంటున్నాను. నేటి అధ్యాపకులకు, విద్యార్థులకు నా హార్దికాభినందనలు తెలియజేస్తున్నాను.

(కె.విష్ణుమోహన్‌రెడ్డి, వార్త ప్రతినిధి)

ఉత్సవాల విజయానికి ఉత్సాహంగా..

ఓయు శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయడానికి ఓయులోని అన్ని రంగాల నుండి అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులతో అనేక మార్లు ఇప్పటికే సమావేశాలు నిర్వహించాం. వారి వారి సూచనలు, సలహాలు తీసుకుంటూ ఉత్సవాలను మరింత ఉన్నతంగా నిర్వహించడానికి ముందుకు పోతున్నాము. ప్రధానంగా ఏప్రిల్ 26, 27, 28 తేదీలలో ప్రారంభవేడుకలతో పాటు సంవత్సరకాలం పాటు నిర్వహించే ఉత్సవాలకు సంబంధించిన పనులు చేయడానికి కావాల్సిన నిర్దిష్టమైన ప్రణాళికలను రూపొందించాము. దీనికి యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (ఔటా), నాన్ టీచింగ్ సంఘాలు, విద్యార్థి సంఘాల సహకారం పూర్తిస్థాయిలో లభిస్తోంది. ఉత్సవాలను విజయవంతం చేయడానికి విస్తృతమైన కసరత్తుచేసి ప్రభుత్వానికి సంవత్సర కాలంపాటు నిర్వహించే ఉత్సవాల నివేదికను ఇవ్వడం జరిగింది. దీనికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఓయు ఉత్సవాలకు రూ. 200 కోట్లు కేటాయించింది. తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖనుండి కల్చరల్ అడ్వైజర్ రమణాచారి, డైరెక్టర్ మామిడి హరికృష్ణ సలహా.. సూచనల ఆధారంగా 26, 27 ,28 జరిగే సాంస్కృతిక ప్రదర్శనల కసరత్తు పూర్తి అయింది. ఓయు ఏగ్రౌండ్‌లో నిర్వహించ తలపెట్టిన ఈ ప్రారంభ వేడుకలకు భారత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ముఖ్య అతిథులుగా హాజరవుతారు. ఈ మూడురోజులపాటు కల్చరల్ ప్రోగ్రాంలు ఓయు ఆర్ట్స్ కళాశాల ముందు జరుగుతాయి. అలాగే ఠాగూర్ ఆడిటోరియంలో ప్రముఖులతో సెమినార్స్, ఉపన్యాస కార్యక్రమాలు ఉన్నాయి. ప్రధానంగా వంద గళాలు, వంద నృత్యాలు, వందడోళ్లతో ప్రత్యేక కార్యక్రమం ఉంటుంది. మొదటి రోజు 15వేల మందికి భోజన ఏర్పాట్లు ఉంటాయి. విద్యార్థులకు వారి వారి వసతి గృహాలలో భోజన ఏర్పాట్లు ఉంటాయి.

ఓయూ శతాబ్ది ఉత్సవ కమిటీ చైర్మన్ ప్రొ.వెంకటేశ్వర్లు

నూతన విధానాలకు పునాదులు వేశాం..

ఓయు మాజీ విసి
ప్రొ. తిరుపతిరావు (2008-2011)

నాకు ప్రభుత్వం ఉస్మానియా యూనివర్సిటీ ఉపకులపతిగా 2008 -2011 వరకు బాధ్యతలు ఇచ్చింది. ఓయును అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి నా వంతుగా కృషిచేశాను. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల నుండి ఓయుకు ఉన్నత విద్య కొరకు వచ్చిన విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని అనేక నూతన విద్యా విధానాలకు పునాదులు వేశాము. ప్రధానంగా ఓయుకు వచ్చిన విద్యార్థులు పోటీపరీక్షలపై ఎక్కువ దృష్టిసారించి ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు వెళ్లేవారు. అక్కడ వేలరూపాయలు చెల్లించి క్లాసులకు సైతం రాకుండా కోచింగులకు ప్రాధాన్యత ఇచ్చేవారు.

ఈ క్రమంలో విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారికి అదే ప్రైవేట్ ఫ్యాకల్టీతో ఓయులో ఉచితంగా కోచింగ్ ఏర్పాట్లు చేశాం. దీనివల్ల చాలామంది విద్యార్థులు ఆ విద్యా సంవత్సరాలలో పోటీ పరీక్షలైన గ్రూప్ -1, 2 , ఎస్సై పరీక్షలలో ఉత్తీర్ణులై అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించారు. అకడమిక్ స్టాండర్డ్స్ (విద్యా ప్రమాణాలు) పెంపొందించడానికి యుజిసి సహకారంతో ఛాయిస్ బేస్ క్రెడిట్ సిస్టమ్ (సిబిసిఎస్) ప్రవేశ పెట్టాము. రెగ్యులర్ పేపర్స్ కాకుండా అడిషనల్‌గా కంపల్‌సరి పేపర్‌ను ప్రవేశపెట్టాము. ఇంగ్లీష్, హ్యూమన్ రైట్స్, పర్యావరణం, ప్రాక్టికల్ ఎతిక్స్, పర్సనాలిటి డెవలప్‌మెంట్, వెల్‌నెస్ (ఆరోగ్యం) కమ్యూనిటీ వర్క్‌ను 4 సెమిస్టర్ పేపర్స్‌లలో ప్రవేశపెట్టాము. ఉస్మానియా యూనివర్సిటీ, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు 1953లోనే మొదటి డాక్టరేట్ ఇవ్వడం జరిగింది. ఆయనతో పాటు దేశంలో మరికొంతమంది నిష్ణాతులకు డాక్టరేట్ ఇచ్చిన ఘనత ఓయుకే దక్కింది. అంతటి ఘనచరిత్ర ఉన్న యూనివర్సిటీని వంద సంవత్సరాలు పూర్తిచేసుకొన్న తరుణంలో ఆ స్థాయిని నిలబెట్టడానికి ఉద్యోగులు, అధ్యాపకులు, విద్యార్థులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది.

టీచింగ్ స్టాఫ్‌ను నింపాలి..

ఓయు ఔటా అధ్యక్షులు
ప్రొ. భట్టు సత్యనారాయణ

ఉస్మానియా యూనివర్సిటి వంద ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నూతన అధ్యయనాలకు నాంది పలకాలి. ఓయుకు ఆసియా ఖండంలో ఉన్న విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యలో ప్రత్యేకతను చాటి ఎన్నో ఘనతలను సాధించిన చరిత్ర ఉంది. కానీ ప్రస్తుతం యూనివర్సిటీలో ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్ ప్రతి ఏటా ఖాళీ అవడంతో యూనివర్సిటీకి గతంలో ఉన్న పేరు ప్రఖ్యాతలను దిగజారిపోయాయి. గతంలో 1254 టీచింగ్ పోస్టులు ఉండేవి. ప్రస్తుతం 40 శాతానికి పడిపోయి 560 మంది ఫ్యాకల్టీతో కొనసాగుతోంది. నాన్ టీచింగ్ స్టాఫ్ కూడా పూర్తిగా తగ్గిపోవడంతో ప్రస్తుతం కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్‌తో కొనసాగడం బాధాకరం.

అప్పటివరకు ఉన్న యుజిసి నాక్ (ఏ గ్రేడ్) అక్రిడేషన్ ఉండేది. యూనివర్సిటీ 2013 ఫిబ్రవరి నుండి యుజిసి నుండి న్యాక్ రెన్యువల్ చేసుకోవాలి. అప్పటినుండి ఇప్పటి వరకు రెన్యువల్ కాలేదు. కానీ రెన్యువల్ కావాలంటే దానికి యూనివర్సిటీలో సరిపోయే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, మౌలిక వసతులు, పరిశోధనా ల్యాబ్‌లు ఉండాలి. యూనివర్సిటీలో ప్రస్తుతం అలాంటి పరిస్థితి కానరావడం లేదు.

ఇదే పరిస్థితి మరో 2 సంవత్సరాలు కొనసాగితే పరిశోధనలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు తగ్గి విద్యార్థుల అభివృద్ధి మరుగున పడుతుంది. అర్హత కల్గిన విద్యార్థులు ఓయుకు రావడం ప్రశ్నార్థకం గానే మారుతుంది. పర్మినెంట్ ప్రొఫెసర్లు లేకపోవడం కారణంగా ఓయుకు యుజిసి, వివిధ ప్రైవేట్ సంస్థల నుండి రావాల్సిన ప్రాజెక్టులు తగ్గుతున్నాయి. దీంతో డిపార్టుమెంట్లలో అభివృద్ధి తగ్గి నూతన టెక్నాలజీకి సంబంధించిన పరికరాలను, పరిశోధనలను అందిపుచ్చుకోలేరు.

ప్రపంచంలోని ఇతర యూనివర్సిటీలలోని విద్యార్థులతో మన విద్యార్థులు పోటీపడలేరు. విద్యార్థులు విద్యలో అభివృద్ధి సాధించి నపుడే రాష్ట్రం అభివృద్ధిలో రాణిస్తుంది. ప్రస్తుతం ఉన్న సీనియర్ అధ్యాపకుల పదవి విరమణ వయస్సును 60 నుండి 65 సంవత్సరాలకు పెంచడంతో పాటు ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను నింపినప్పుడే తెలంగాణలో ఉన్నత విద్యాభివృద్ధికి నాంది పలుకుతుంది. అప్పుడు మాత్రమే ఓయు శతాబ్ది ఉత్సవాలకు సార్థకత ఏర్పడుతుంది.

మరో వందేళ్లకు ప్రణాళికలు రూపొందించాలి..

ఓయూ ఎన్‌జీఓస్ అధ్యక్షులు
జ్ఞానేశ్వర్

ఉస్మానియా యూనివర్సిటి వంద వసంతాలను పూర్తి చేసుకొని శతాబ్ది ఉత్సవాలను నిర్వహించుకోవడం ఆనందదాయకం. ఇలాంటి తరుణం లో నాన్‌టీచింగ్ ఉద్యోగులుగా యూనివర్సిటీలో పనిచేస్తున్న అనుభూతి మరువరానిది. కానీ యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నూతన అధ్యయనాలకు పునాదులు వేసి మరో వంద సంవత్సరాలకు సరిపోయే ప్రణాళికలను రూపొందించి చరిత్రలో మరో మైలురాయిగా నిలవాలి.

ప్రస్తుతం యూనివర్సిటీలో ఉద్యోగులకు జీతాలకు, ఫించన్లకు సరిపోయే నిధులు లేకపోవడం బాధాకరం. ప్రస్తుతం యూనివర్సిటీ ఉద్యోగుల జీతాలకు, ఫించన్లకు 400 కోట్లకు పైగా అవసరం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇటీవల 261 కోట్లు మాత్రమే పెంచడం పట్ల ఉద్యోగులు నిరుత్సాహంగా ఉన్నారు.

ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఉద్యోగులతో సమానంగా యూనివర్సిటీ ఉద్యోగులకు సైతం అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. ప్రధానంగా హెల్త్‌కార్డులు, టైమ్స్ స్కేల్.. కాంట్రాక్ట్ పద్ధతిలో చేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి. శతాబ్ది ఉత్సవాల్లో నాన్ టీచింగ్ ఉద్యోగులకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలి. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా యూనివర్సిటీ అభివృద్ధికి పునరంకితం కావటం అందరి కర్తవ్యం.

సైన్సు..సాహిత్యం

రెండు ప్రపంచాల్ని చూపిన ఉస్మానియా

పదిహేనేళ్ల వయసులో ప్రీ యూనివర్సిటీ కోర్సులో చేరడానికి హైదరాబాదు నగరం చేరుకున్నాను. అలా నాలుగైదేళ్ల మహానగరంతో అనుబంధం బలపడ్డాక, తెలంగాణ ఉద్యమం వల్ల ఒక విద్యా సంవత్సరం కోల్పోయాక, యువ విద్యార్థి నాయకుడు జార్జిరెడ్డి మరణం తర్వాత, విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టాలన్న ఉద్యమం తర్వాత..ఒక సగటు విద్యార్థిగా వీటిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొంటూనే, బయాలజీ విద్యార్థిగా చదువు కొనసాగిస్తూనే సాహిత్యరంగ ప్రవేశం చేశాను. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చేరకముందే డిగ్రీ విద్యార్థిగా ఆర్ట్స్ కాలేజీలో నాకు అభినందన సభ ఏర్పాటైంది. 1973 ఉగాది కథల పోటీలో నా కథకు బహుమతి రావడం, విద్యార్థి నేత శంకర్రావు అభినందన సభ ఏర్పాటుచేయడం మరిచిపోలేనిది. మొదటిసారి వైస్ ఛాన్సలర్‌ను, ప్రొఫెసర్లను దగ్గరనుండి చూడడం..ఒక చిత్రమైన అనుభవం. నూకల నరోత్తమ రెడ్డి వైస్ ఛాన్సలర్ సభకు అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్లు మొదలి నాగభూషణ శర్మ, పాకాల యశోదారెడ్డి, ఇంకా ఇతరులు ప్రోత్సహిస్తూ ఉపన్యసించడం వల్ల ఊహించనివేవో జరిగిపోతున్నట్లయ్యింది.

1974–81 మధ్య నా అనుబంధం ఉస్మానియా యూనివర్సిటీతో మరింత బలపడింది. యం.యస్సి. విద్యార్థిగా, వెనువెంటనే పిహెచ్.డి పరిశోధన విద్యార్థిగా పోస్ట్ డాక్టోరల్ పరిశోధకుడిగా, అడ్‌హాక్ లెక్చరర్‌గా, యూనివర్సిటీ వ్యవస్థలో పూర్తిగా భాగమైపోయాను. 1975లో యం.యస్సి. ప్రథమశ్రేణి ఉత్తీర్ణత, వెంటనే 1976లో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్) ఫెలోషిప్ తెచ్చిపెట్టింది. తెలంగాణలోని అప్పటి పది జిల్లాలు విస్తృతంగా పర్యటించడం, వేరుశనగ పంట మట్టి నమూనాలు తెచ్చి ప్రయోగశాలలో ప్రాసెస్ చేయడం, వృక్ష పరాన్న జీవుల్ని అధ్యయనం చేయడం..అప్పటిపని. మా ప్రొఫెసర్ వి.యం. దాస్ నాకు పూర్తి సహకారం అందించేవారు. ఆరోజుల్లో నేనున్న హాస్టల్ రూం చాలా పాపులర్. చాలా పెద్దవాళ్లంతా వస్తుండేవారు. ఆరోజుల్లోనే ప్రఖ్యాత నవలా రచయిత దాశరథి రంగాచార్య, ప్రముఖ కవులు జ్వాలాముఖి, కె.శివారెడ్డి మొదలైనవారు వచ్చారు.

ఓసారి ఓ యువకుడు వచ్చి తన పేరు విఠల్ అని పరిచయం చేసుకున్నాడు. గదిలోకి పిలిచి కూర్చోబెట్టాను. "కలవమని కబురుపెడితే వచ్చాను" అని అన్నాడు. 'మీరు నాకు పరిచయమే లేదు. నేను మిమ్మల్నెందుకు కలువమంటానూ?' అని అన్నాను. 'సార్! నేను సార్ గద్దర్ని- ఎవరో అమెరికా ప్రొఫెసర్‌ను కలిపిస్తానన్నారు' అని అన్నాడతను.

'అవునా' అని ఆశ్చర్యపోయి గెస్ట్‌హౌస్‌లో ఉన్న వెల్చూరి నారాయణరావుని, అక్కడే ఉన్న చేకూరి రామారావును గద్దర్‌కి పరిచయం చేశాను.

నా గది కిటికీలోంచి చూస్తే ఎదురుగా సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజస్ కనిపించేది. అందులో ఇద్దరు ప్రముఖ రచయితలు డిప్లమాలు చేస్తుండేవారు.-వల్లంపాటి వెంకట సుబ్బయ్య, ఎ.వి.రెడ్డి శాస్త్రి! వారిద్దరూ తరచూ వస్తుండేవారు. నేనూ వారి హాస్టల్‌కు వెళుతుండేవాణ్ని. సాహిత్యం, భాష మొదలైన విషయాలు ఎక్కువగా చర్చించుకునేవాళ్లు. వారిద్దరు టీచర్ కాండిడేట్లు, నాకన్నా పదిహేనేళ్లు పెద్దవాళ్లు. అయినా నాతో సరదాగా ఉండేవాళ్లు. నా మాండలిక కవిత్వం, మామూలు కవిత్వం చదివించుకుని వినేవారు. నేను రీసెర్చ్ స్కాలర్‌గా ఉన్న రోజుల్లో కొత్తగా యం.ఎ. లోను, ఎల్ఎల్‌బిలోను యువకవులు, రచయితలు చేరారు. వారిలో నందిని సిధారెడ్డి, నాళేశ్వరం శంకరం, గుడిహాళం రఘునాథం, నవలా రచయిత పి.వి.రమణ, కందుకూరి శ్రీరాములు మొదలైనవారంతా యం.ఎ.తెలుగులో చేరినవాళ్లు. నందిగం కృష్ణారావు, జింబో రాజేందర్, దేశ్‌పాండే మొదలైన వారు 'లా' విద్యార్థులు. అప్పటికే నావి రెండు పుస్తకాలు వచ్చాయి కాబట్టి ఈ యువక బృందం సాయంత్రాలు నా దగ్గరకి వచ్చేవారు. క్యాంటీన్‌లో కూర్చుని రాత్రి పదిదాకా కబుర్లు, సాహిత్య దుమారాలు, సంచలనాలు వగైరాలు. పగలంతా పరాన్న జీవుల అధ్యయనం, బ్యాక్టీరియా, ఫంగస్‌లతో ప్రయోగాలు.. సాయంత్రం సాహితీమిత్రులతో కాలక్షేపం.

డా.దేవరాజు మహారాజు
ప్రముఖ సాహితీవేత్త
విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్

ఆరోజుల్లోనే జువాలజీ డిపార్టుమెంటుకు డా.సలీం అలీ వచ్చారు. ఆయన దేశంలోనే పేరెన్నికగన్న పక్షి శాస్త్రవేత్త. చిన్నగా, సన్నగా పక్షిలాగున్న ఆ మహాశాస్త్రవేత్త అనుభవాలు వింటుంటే వళ్లు గగుర్పొడిచింది. నిబద్ధత అంటే ఏమిటో, అంకితం కావటం అంటే ఏమిటో ఆయన ఉపన్యాసం చెప్పింది. ఆరోజుల్లో రీజనల్ రీసెర్చ్ లాబొరేటరీలోనూ ప్రముఖుల ఉపన్యాసాలు వినేవాణ్ని. ఆ ఆరార్ ఎల్లే ఇప్పుడు ఐఐసిటీగా మారింది. ఉస్మానియా యూనివర్సిటీయే గ్రాంట్ ఇచ్చి సెంట్రల్ రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్-కటక్‌కు, భువనేశ్వర్‌కు, న్యూఢిల్లీకి పంపించింది.

ఇన్నేళ్లు యూనివర్సిటీ క్యాంపస్‌లో ఉండి కూడా ఆర్ట్స్ కాలేజీలో చదువుకోలేకపోయానే అని ఒరోజు వెళ్లి జర్మన్ డిప్లొమా కోర్సులో చేరాను. అలాగే చుట్టుపక్కల ఎక్కడో ఏదో కార్యక్రమం జరుగుతుం డేది. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ ఆడిటోరియంలో ప్రముఖ బెంగాలి చలనచిత్ర దర్శకుడు, కవి బుద్ధదేవ్ దాస్‌గుప్త ఉపన్యాసాలు ఏర్పాటయ్యాయి. ఆయన ఉన్న మూడురోజులు ఆయనతో సమాంతర చలనచిత్రాల గురించి తెలుసుకోవడం జరిగింది. ఆ రోజుల్లో నేను 'క్యాంపస్ కిటికీలోంచి' అని ఓ కవిత కూడా రాశాను.

సాహిత్యానికి-సైన్సుకు వారధిగా నిలబడగలిగానంటే, రెండింటికీ సమన్వయకర్తగా ఉన్నానంటే అందుకు నాకు వేదికగా నిలిచింది ఉస్మానియా విశ్వవిద్యాలయమే. నాకు పిహెచ్.డి. ప్రకటించినప్పుడు 'దక్కన్ క్రానికల్' ఆంగ్ల దినపత్రిక రిపోర్టర్ వెతుక్కుంటూ డిపార్ట్‌మెంట్‌కు వచ్చాడు. ఒక తెలుగుకవి జీవశాస్త్రంలో పిహెచ్.డి.సాధించడమన్నది వారికి విశేషమైన సమాచారం. నా ల్యాబ్‌లోనే ఓ మూల కూర్చుని ఇంటర్వ్యూచేశాడు. ఓ వారం తర్వాత ఆ పత్రిక ఆదివారం అనుబంధంలో 'వేర్ సైన్స్ అండ్ పొయెట్రీ మీట్' శీర్షికతో ప్రొఫైల్ ప్రచురితమైనప్పుడు సైన్స్ కాలేజీ ప్రొఫెసర్లకు నేను కవినని అప్పుడే తెలిసింది. నా ఎదుగుదలకు వెన్నెముక ఉస్మానియా విశ్వవిద్యాలయమే! ■

జ్ఞానం-కీర్తి

కథ

శౌండిన్యుడి గురుకులంలో ప్రమదుడు అనే శిష్యుడు ఉండే వాడు. ప్రమదుడు ఒకసారి పక్క నున్న పట్టణానికి వెళ్లి, కళా ఖండాలు ప్రదర్శించే ఒక ప్రదర్శనాలయానికి వెళ్లాడు. అక్కడ అనేక బొమ్మలు, చిత్రాలతో పాటు జంతుచర్మాలు, ఎముకలు, కొమ్ములు దంతాలు మొదలైన జంతు సంబంధ కళాఖండాలను చూశాడు. అప్పుడే వాడిలో ఒక ప్రశ్న ఉదయించింది. జంతుచర్మాలు, కొమ్ములు, దంతాలతో చేసిన కళాఖండాలు ఎంతోకాలం ఉండి, కళాత్మకంగా ఎంతో ఆనందాన్ని ఇస్తున్నాయి. కానీ మనిషికి సంబంధించిన ఏవిధమైన అవయవంగాని, చర్మంగాని కళాఖండాలుగా మిగలడంలేదు. అవి మనిషి మరణిస్తే మనిషితోపాటు సమసిపోవలసిందేకాని ఉపయోగ పడటంలేదు. అంటే మనిషి శరీరాన్ని జంతువుల అవయవాల వలె కళాఖండాలుగా తయారుచేసేటట్టు భగవంతుడు ఎందుకు సృష్టించలేదో వాడికి అర్థంకాలేదు.

గురువు శాండిన్యుడి వద్దకు వెళ్లి "గురువుగారూ! జంతువుల చర్మాలతో, దంతాలతో, కొమ్ములతో చేసిన కళాఖండాలు ఎన్నో సంవత్సరాలు మన్నుతాయి, కానీ మనిషి శరీరానికి ఆవిధమైన అదృష్టం భగవంతుడు ఎందుకు కలుగచెయ్యలేదు?" అడిగాడు.

శాండిన్యుడు చిరునవ్వుతో శిష్యుడి సందేహాన్ని అర్థంచేసుకుని ఈ విధంగా చెప్పాడు- "అదే భగవంతుని సృష్టి రహస్యం నాయనా, భగవంతుడు కొన్ని జంతువులకు ఎంతోకాలం చక్కగా పనిచేసే శరీర అవయవాలు ఇచ్చాడు. మరి మనిషికి అపూర్వమైన జ్ఞానం ఇచ్చాడు. ఆ జంతువుల అవయవాలను కళాత్మకంగా తయారుచేసి మనిషి నిలువచేయగలడు. అదే మనిషి చేసే మంచి పనులు, పంచి ఇచ్చే జ్ఞానం కలకాలం ఉండి లోకానికి మేలు చేయగలవు. ఉదాహరణకు ఒక శాస్త్రజ్ఞుడు అనేక శ్రమలకోర్చి తన పరిశోధనలతో ఒక రోగానికి మంచి మందు కనుగొంటే, అతని జ్ఞానం వలన ఎంతో మంది రోగులు రోగవిముక్తులవుతారు. అతని జ్ఞానం తరతరాల వారికి మేలు చేస్తుంది. అతని కీర్తి శాశ్వతమవుతుంది. అందుకే ఉత్తములు చనిపోతే కీర్తిశేషులు అంటారు. ఇదే మనిషి జన్మకు, జంతుజన్మకు బేధం" అని వివరించాడు శాండిన్య మహాగురు.

ప్రమదుడి సందేహం తీరింది. ఆరోజునుంచి ప్రమదుడు, మంచిపనులు చేయడం, మంచిని బోధించడం చేస్తూ మంచిపేరు తెచ్చుకున్నాడు.

-కంచనపల్లి వేంకట కృష్ణారావు

రంగులు వేయండి

బొమ్మ నేర్చుకుంటారా



నీరమ్మా!

బాలగీతం

నీరమ్మా! నీరమ్మా!
నీవు పవిత్రతకు
మారుపేరమ్మా!

కృష్ణ, గోదావరి జీవనదుల్లో
గలగల పారే నీరమ్మా!
కారుమబ్బుల గుండెలనుండి
జలజల కారే నీరమ్మా!

కొండల మధ్యలో నుంచి
జడిగా దూకే నీరమ్మా
బండల మాటున నుంచి
వడిగా పారే నీరమ్మా!

చెరువులు, సరస్సులలో
శాంతంగా ఉండే నీరమ్మా!
మహా సముద్రాలలో
అలల్లా ఎగిసే నీరమ్మా!

గాలి వానలు, తుఫానుల్లో
ఉగ్రరూపం దాల్చే నీరమ్మా!
వరదల ఉపద్రవాల్లో
ఊళ్లను కూడ ముంచే నీరమ్మా!

పరమశివుని తలపై
పావనగంగ నీరమ్మా
భగీరథుడి తపస్సుతో
నేలకు దిగిన నీరమ్మా!

-కందేపి రాణీప్రసాద్

హలో ఫ్రెండ్...

చిన్నారుల ప్రశ్నలకు

వార్త సిఎండి, మేనేజింగ్ ఎడిటర్

గిరీష్ అంకుల్ సమాధానాలు

-సి.శ్రీకాంత్, అనంతపూర్.

ప్రశ్న: గిరీష్ సంఘీ అంకుల్ గారికి నమస్తే. నేను ఎనిమిదో తరగతి చదువుతున్నాను. నక్షత్రాలు ఒక్కోసారి రంగుల్లో కనిపిస్తాయి. కారణం ఏమిటి? అలాగే కొన్ని మాత్రమే ఎక్కువ ప్రకాశవంతంగా ఉంటాయి. ఎందుకు? దయచేసి చెప్పండి.

జవాబు: శ్రీకాంత్! వాస్తవానికి నక్షత్రాలన్నీ తెల్లనివే. అయితే అవి మనకు దూరంగా లేదా దగ్గరకు సమీపిస్తున్నట్లు లేదా మరో దిశగా ప్రయాణిస్తున్నట్లు కనపడటం వల్లనే వివిధ రంగుల్లో ఉన్నట్లుగా భావిస్తాం. ఒక నక్షత్రం వేగంగా మన దృష్టి ఉన్న దిశగా వచ్చేటప్పుడు దాని కాంతితరంగాల నిడివి తగ్గి ఆకుపచ్చ, నీలం లేదా ఊదా రంగుల్లో ఉన్నట్లు భ్రమించడం జరుగుతుంది. మన దృష్టికి దూరంగా పోతున్న నక్షత్రాలు పసుపు, ఎరుపు లేదా ఊదారంగుల్లో కనపడతాయని డాప్లర్ ఎఫెక్ట్ సిద్ధాంతం చెబుతోంది. తర్వాతికాలంలో ఇది పాక్షిక నిజమని తేలింది. చలనం వలన కలిగే రంగుతేడా కంటికి కనపడాలంటే ఆ నక్షత్రం సెకనుకు లక్షలాది కి.మీ.చొప్పున అతి వేగంగా కదలాలి. అయినప్పటికీ ఒకేసారి దగ్గరకు వచ్చే తెలుపు నక్షత్రంలోని నీలి కిరణాలు ఊదారంగుగా మారతాయి. ఆకుపచ్చ కాంతులు నీలం రంగుగా మారతాయి. అతి నీలలోహితం నుంచి ఊదా పరారుణం నుంచి ఎరుపుగా మారుతాయి. మొత్తంమీద తెలుపురంగులో ఉండే విభాగాలన్నీ స్థిరంగా ఉండి, చివరకు తెలుపు రంగు మాత్రమే కనిపిస్తుంది. నక్షత్రాలు వెలువరించే కాంతికి, రంగులకు కారణం వాటి ఉష్ణోగ్రత. నక్షత్రగోళాలలో ఉష్ణోగ్రత ఎంత అధికస్థాయిలో ఉంటే అంతగా నక్షత్రం ప్రకాశవంతంగా ఉంటుంది. మచ్చుకు నీలిరంగులో కనిపిస్తున్నట్లుగా ఉండే నక్షత్రాల ఉపరితల ఉష్ణోగ్రత 30 వేల డిగ్రీల సెల్సియస్ వరకు ఉంటుంది. ఆయా గోళాల ప్రకాశం వాటి దూరంమీద కూడా ఆధారపడి ఉంటుంది. తక్కువ ఉష్ణోగ్రత గలవి దగ్గరగా ఉన్నా తక్కువ ప్రకాశంతో కనిపిస్తాయి. అధిక ఉష్ణోగ్రత, ప్రకాశం ఎక్కువ కలిగినవి దూరంగా ఉంటే మాత్రం తక్కువ ప్రకాశంతో కనిపిస్తాయి.

ఆర్.మైత్రేయి, వరంగల్.

ప్రశ్న: గిరీష్ సంఘీ అంకుల్ గారికి నమస్తే. నేను ఏడో తరగతి చదువుతున్నాను. కీటకాలకు చెవులుంటాయా? దయచేసి చెప్పండి.

జవాబు: మైత్రేయీ! క్రిమికీటకాలకు చెవులు ఉండకపోయినా మనిషికి ఉండే ఇయర్ డ్రమ్ మాదిరే వాటికి టింఫానిక్ లేయర్ ఉంటుంది. ఈ లేయర్ కొన్నిటిలో బాహ్య అస్థిపంజరంలో, కొన్నిటిలో ముందుకాళ్లలో, మరికొన్నింటిలో ఉదరంకింద ఉంటుంది. కొన్ని కీటకాలలో చర్మంపైని రోమాలే శబ్దాలను వినగలుగుతాయి.

ఆకట్టుకునే ఆర్ట్స్ కళాశాల కట్టడం!

అందాల లోగిలి
ఆర్ట్స్ కళాశాల భవనం.
ఎటు చూసినా రాచఠీవి
ఉట్టిపడుతుంది. వైవిధ్య
భరితమైన ఆర్చీల అందం
చూసి తీరవలసిందే.





ఇరువైపుల
చక్కని పనితనంతో
తీర్చిదిద్దిన మెట్లువరుస,
రాజసానికి
ప్రతీకల్లా కనిపించే
నిలువెత్తు స్తంభాలు..
పైకి చూస్తే
ఆ నిర్మాణ సొగసు
చూపును కిందికి
దిగనివ్వదు.

కారిడార్లలో నడుస్తూ..
ఆ కట్టడ వైచిత్రికి
అచ్చెరువొందుతూ,
సుదీర్ఘ చరిత్రను మననం
చేసుకుంటూ ఉంటే
కాలమే తెలియదు.
కాలమెంత మారినా ఆ
కట్టడం ఆకట్టుకోవడంలో
అగ్రస్థానంలోనే ఉంటుంది.

ఉత్తేజ భరితాలు ఉస్మానియా భవనాలు!

పరిశోధనకు చక్కటి గుర్తింపును, ప్రోత్సాహాన్ని అందించే దేశీయ యూనివర్సిటీలలో ఓయు ఒకటి. యూనివర్సిటీలో పరిశోధనా రంగాన్ని బలోపేతం చేయడానికి 2009లో సెంట్రల్ ఫెసిలిటీస్ ఫర్ ఆర్ అండ్ డి ని ఏర్పాటు చేశారు.

ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల 1929లో ఏర్పాటైంది. అప్పటి మొత్తం బ్రిటిష్ ఇండియాలో ఇది 6వ ఇంజనీరింగ్ కాలేజీగా ఖ్యాతి నార్జించింది. ప్రస్తుత, శాశ్వత భవనానికి 1947లో మార్చారు.

ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీకి వందేళ్ల పైబడిన చరిత్ర ఉంది. 1899లోనే ఇక్కడ న్యాయవాద వృత్తిలో చేరాలని కోరుకున్న విద్యార్థులకు న్యాయశాస్త్ర తరగతులను ప్రారంభించారు. జ్యుడిషియల్ అధికారులకు జ్యుడిషియల్ టెస్ట్ క్లాసులు నిర్వహించారు. అంటే ఉస్మానియా యూనివర్సిటీ కంటే ముందే ఉన్నదీ కళాశాల. 1923లో పై చెప్పిన తరగతులను రద్దుచేసి ఉస్మానియా యూనివర్సిటీ లా డిపార్ట్‌మెంట్‌ను ఆర్ట్స్ కాలేజీలో ఏర్పాటు చేశారు.

టాగోర్ ఆడిటోరియంను 1970 తొలినాళ్లలో నిర్మించారు. సాంస్కృతిక కార్యక్రమాలకు, విద్యా సంబంధ సెమినార్లకు, సభలకు చక్కటి వేదికగా అలరారుతోంది.

కథ

కొక్కరోకో

– మూరిశెట్టి గోవింద్

రోజంతా ప్రపంచాన్ని చుట్టి అలసి సొలసిన సూర్యుడు నీరసించి పడమటి కొండల వెనకకు జారుకున్నాడు, విశ్రాంతి తీసుకోవటానికా అన్నట్టు, సంధ్య చీకట్లు కొద్దికొద్దిగా అలుముకొంటూ ఉన్నాయి.

పుంజుకోడి బొండగ ఇంకనూ నిండినట్టు లేదు. మేతకోసం అటూ ఇటూ తిరుగుతూనే ఉంది. కోడిపెట్ట మాత్రం అప్పుడే గూటికి చేరిపోయింది.

ఇంటి యజమానురాలు ఇంటి ముందు అటు ఇటు తిరుగుతున్న కోడిపుంజును బోబో అని పిలిచి, కొన్ని నూకలు వెదజల్లి, తింటున్నప్పుడు ఏమార్చి ఒడిసిపట్టేసి గంపకిందేసి ఇంటిలోనికి వెళ్లిపోయింది.

కోడిపుంజు అరిచి గీపెట్టినా తన రెక్కలను టపటపమని కొట్టి గింజుకున్నా వెనుకా ముందు ఆలోచించైనా లేదు. అనుకున్న పనిచేసి వెళ్లిపొయ్యింది.

గంపకిందున్న పుంజుకోడి ఊరంతా మాటు మణిగినా ఆందోళనతో అటు ఇటు కదులుతూనే ఉంది. ఎంత ఆలోచించినా విషయం దానికి అర్థం కాలేదు.

ఇంటి యజమానురాలు ఎప్పుడూ లేనిది ఈ రోజు నూకలు ఎందుకు చల్లినట్లు? ఎప్పుడూ గూటిలో పెట్టకోడితో ఉండే తనను గంపకింద ఎందుకు వేసినట్టు? మామూలుగా సాయంకాలమైతే గూటిని తెరిచిపెట్టి ఉంచేవాళ్లు పెట్టకోడితోపాటు తను లోపలికెళ్లిన తరువాత ఓ పెద్ద బండరాతిని అడ్డంగా ఉంచిపెట్టేవాళ్లు.

కోడిపుంజుకు కోడిపెట్టకు ఊహ తెలిసినప్పటి నుంచి ఒకదాన్ని ఒకటి వదలిపెట్టి దూరంగా ఎప్పుడు ఉండింది లేదు. ఎంతో అన్యోన్యంగా జీవిస్తూ ఉండేవి. రాత్రయితే ఒకదాని పక్క ఒకటి చేరి ఏవేవో ఊసులాడుకుంటూ గూటిలో వెచ్చగా సేదతీరేవి. జీవితాంతం ఇలాగే జరిగిపోవా లని గూడ కోరుకొనేవి.

పుంజుకోడికి ఏదైనా పెద్ద మొత్తంలో ఆహారం లభిస్తే ముక్కుతో కరుచుకొని తెచ్చి పెట్టకోడి ముందేసి ప్రేమతో తినమనేది, పెట్టకోడి "నువ్వే తిను" అని సున్నితంగా తిరస్కరించేది. అందుకు పుంజుకోడి "మనం ఊహ తెలిసినప్పటినుంచి సహజీవనం చేస్తూ ఉన్నాం. కష్టాన్నిగాని, సుఖాన్నిగాని కలిసి పంచుకోవాలి, అది ధర్మం అనేది. దాంతో కోడిపెట్ట కాదనకుండా తినేది. పెట్టకోడికి ఏదైనా మేత దొరికినా అంతే.

అలా ఉన్న రెండు కోళ్లను ఇల్లుగలావిడ నిర్దాక్షిణ్యంగా వేరు చేసింది. ఇలాంటప్పుడు పుంజుకోడి కుదురుగా ఎలా ఉండగలదు.

పుంజుకోడి అవస్థను గమనించిన పెట్టకోడి "పుంజుమామా! ఏం నిద్దుర పట్టలేదా? ఆందోళనతో అటు ఇటు కదులుతూ నీలో నీవే ఏదేదో మాట్లాడుకుంటున్నావు. నా నుంచి వేరు చేశారనేదే గదా నీ బాధంతా! తొలి జాము గడిచిపోతూ ఉంది. ఊరు ఊరంతా ఆదమరచి నిద్రాదేవి వొడిలో జోగుతూ ఉంది. మరో మూడు జాములు ఎంత? కన్ను మూసి తెరిచేలోపల తెల్లవారిపోతుంది. ఉదయాన్నే మళ్లీ మనం కలుసుకోవచ్చు. ఎంత ప్రయత్నించినా ఈ లోపల మనం కలుసుకోలేం. ఎందుకంటే నేనున్న గూటికడ్డంగా ఓ బండరాతిని పెట్టారు. నీవున్న గంపపైనా అలాంటి బండరాతినే పెట్టారు. వీటి నుంచి బయట పడటం మన తరం కాదు. అందుకే నిద్దురపో..." అని చెప్పింది ఎంతో ప్రేమగా.



పెట్టకోడి మాటలు విన్న పుంజుకోడి "ఎలా నిద్దుర పొమ్మంటావు పెట్టమరదలా? నీ నుంచి నన్ను వేరు చేశారు.

అదలా ఉండనీ, ఈ రోజు సాయంకాలం ఇంటిగల్లావిడ ఎప్పుడూ లేనిది బోబో అని ప్రేమను వొలకబోస్తూ పిలిచి నూకలు చల్లి, నేను తింటుండగా ఏమార్చి పెడరెక్కలు వేసి వేరుగా మూసిపెట్టినప్పటి నుంచే నా మనస్సు కీడును శంకిస్తూ ఉంది. తెల్లవారితే ఏం జరగబోతోందో ఏమో అందుకే ఈ ఆందోళనంతా" అని సమాధానమిచ్చింది.

అది విన్న పెట్టకోడి ఆశ్చర్యం వ్యక్తప రుస్తూ "ఏంటి? నీకు ఈ రోజు తినమని నూకలు చల్లిందా? విచిత్రంగా ఉందే!మొన్నక రోజు ఆమె బియ్యం చేటలో పోసుకొని రాళ్లు ఏరుతుంటే చూశాను. ఎప్పుడూ పురుగు, పుట్ర తిన్న నా కంటికి ఆ బియ్యపు గింజల్ని చూడగానే కంటికింపుగా అదో పలహారంగా కనబడింది. అక్కడే తచ్చాడు తుంటే రెండు బియ్యపు గింజలన్నా వెయ్యకపోతుందా? అనుకొన్నాను. ఆమె వెయ్యలేదు సరికదా! ఆ ఛాయలకైనా రానీయలేదు. అయితే నేను ఏదో విధంగా ఆమెను ఏమార్చి చాటలో ఉన్న బియ్యాన్ని రెండు సార్లు బొక్కేశానులే. అంతే! ఆమె ఒక కట్టె విసిరింది. దాంతో నా కాలూ విరిగింది. తరువాత దానంతటదే కట్టుకుందిలే. అయితే ఇప్పటికీ కుంటుతూనే ఉన్నాను.

అలాంటిది ఈ రోజు నీకు పిలిచి నూక లేసిందంటే నా అనుమానమే నిజమైందన్నమాట. ఈ రోజు మధ్యాహ్నం నేను ఇంటి ముందు అలా.. అలా మేత కోసమని తచ్చాడు తున్నాను. అక్కడేదో దొరుకుతుందని కాదు, నా ఆశంతా ఇంటి యజమానురాలు గడపలో కూర్చొని భోంచేస్తూ ఉంది ఎలాగూ అన్నం విదిలించదు.

నేను ఆమె దరిదాపునకెళ్లినప్పుడైనా ఎంగిలి చేత్తో నన్ను తరిమితే రెండు మెతుకులన్నా రాలకపోతాయా? తినొచ్చని ఎదురుచూశాను.

నా ఆశ నిరాశయ్యింది. ఎందుకంటే ఆమె తిన్న తరువాత కంచాన్ని, చేతిని బాగా నాకేసి తరువాత ఇస్సూమని తరిమిందిలే! ఇక మిగిలిందేమిటి నాకు నిరాశ తప్ప. ఈ సందర్భంలోనే కొండలాంటి ఓ భారీ కాయం లోనికి వచ్చింది. అతను నిలబడి ఉన్నప్పుడు తను తన పాదాలను గాని పాదరక్షలు గాని చూడలేనంతటి బానలాటి పొట్ట గలవాడు. అతను తన భారీకాయంతో రొప్పుతూ చెమటలు కక్కుతున్న శరీరంతో లోనకొచ్చాడు. ఇల్లుగలావిడ నీళ్ల తెచ్చిచ్చి కుశల ప్రశ్నలు వేస్తూ ఉంది...

అతను ఇప్పుడే రావటం అందరూ బాగున్నారు. ఇలాంటి సమాధానాలు చెబుతూ వోరకంటితో నన్ను తినేసేవాడిలా చూశాడు. ఆ పైన అత్తగారు కోడిపెట్ట మనదేనా? అని అడిగాడు. తనేదో ఆయనకి స్వంతమైనట్టు. ఇంటి యజమానురాలు ఇంకో అడుగు ముందుకేసి కోడిపెట్ట మనదే, గుడ్లు కూడా పెడుతూ ఉంది అల్లుడూ అంది. పరవాలేదు గుడ్లు పెడుతున్న సాకుతో మనల్ని ఆమె కాపాడబోతుందని అని క్షణకాలం సంతోషపడ్డాను. అంతలోనే నా సంతోషం ఆవిరైంది.

అతను "గుడ్లు పెట్టే కోడిని కోసి తింటే బాగుంటుందంటారు అత్తా!" అన్నాడు.

దాంతో మళ్లీ నాకు ప్రాణభయం పట్టుకుంది. ఆమె- అగ్గికి ఆజ్యం పోసినట్టు "దాందేమి భాగ్యం అల్లుడూ!" అంది. మొదట్లో భయపడినా తరువాత వాళ్ల మాట వరుసకు అలా మాట్లాడుకుంటున్నారేమో! పైగా నేను వట్టికోడిని కాదు కడుపుతో ఉన్నాను. ఇలాంటి సమయంలో మానవత్వమున్న ఏ మనిషీ కోసి తినరని నిర్ధారణకొచ్చి ఆ సంగతే మరిచిపోయాను. ఇప్పుడు నీవు చెబుతూ ఉంటే గుర్తుకొస్తూ ఉంది. ఆ వచ్చినవాడు నా పాలిట యముడని, ముందు మనల్నిద్దర్ని వేరు చేసి ఇంటి యజమానురాలు అల్లుడి కోరిక మేరకు నన్ను చంపాలనుకున్నదో, ఏమో!

పెట్టకోడి ఆందోళనను అర్థం చేసుకొన్న పుంజుకోడి "పెట్ట మరదలా! ఇప్పుడు నీ కొచ్చిన ఆపదేంలేదు. నువు భయపడకు. ఆ మానవులు బహుతెలివైనవారు సుమా! వారి పూర్వాపరాలను పరిశీలించిన యెడల మనకర్థమవుతున్నదేమంటే మీ కోడిపెట్టల్ని కోసి తిన్న సందర్భములు బహు తక్కువ. వారు ఎక్కువగా మా పుంజు జాతినే కోసి తింటూ ఉంటారు. ఎందుకంటే మీ పెట్టజాతి ఉంటే గుడ్లు పెట్టగలరు. పొదిగి మరిన్ని పిల్లల్ని చేయగలరు. అందుకు మా అవసరం కూడా ఎంతో కొంత ఉందనుకో. ఉన్నా ఇంటికో పుంజు అవసరం లేదు కదా! ఊరికో నాలుగైదు పుంజులుంటే సరిపోతుందని వారి ఆలోచన. మన పెట్ట ఏ పుంజుతో తిరిగితేనేమి? గుడ్లు పెట్టేది మన గూట్లోనే కదా!" అనుకుంటూ ఉంటారు.

ఇంకొక విషయం- వారు దేవతల్ని మొక్కేటప్పుడు కూడా కోడిపుంజు పొంగలి పెడతామంటారేగాని కోడిపెట్ట పొంగలి పెడతామని ఎక్కడా ఇంతవరకు అనలేదు. పైగా ఈ నరులు అప్పుడప్పుడు జాతర్లు అలాంటివి చేస్తూ ఉంటారు. అందులో నోరులేని మూగజీవులను బలిస్తూ ఉండటం పరిపాటి. ఈ ఏ జాతరలోనైనా దున్నపోతును తెచ్చి బలిస్తూ ఉంటారు గాని గేదెను అస్సలు బలీయరు. గేదైతే పాలిస్తుంది. దున్నవల్ల లాభమేముంది? మేత ఖర్చు తప్ప. అలా అవసరమనుకున్నా ఊరికొక్క దున్నుంటే చాలుగదా! ఏ విధంగా ఆలోచించినా అవదంటే నాకే కానీ నీకేమాత్రం కాదు. నువు నిర్భయంగా ఉండవచ్చు అని ధైర్యం చెప్పింది.

పుంజుకోడి చెప్పిన మాటలు విన్న పెట్టకోడి "నువ్వేన్నైనా చెప్పు పుంజుమామా! ఇక్కడ ఆపద నీకొచ్చినా నాకొచ్చినా ఒకటే. కానీ ఇక్కడ మన జాతికొచ్చిన ఆపదను గురించి విచారించాలి. బాధపడాలి. మనం నరులను నమ్ముకోవటంకంటే కుక్క నక్కను నమ్ముకోవటం మంచిదంటారు. ఈ జంతువులకు వంచన మాత్రమే తెలుసు. కానీ ఈ నరులు నయవంచనకు పెట్టింది పేరు.

కుక్క, నక్కదంటే పశుధర్మం. నక్క ఒక మేకను చంపి తినొచ్చు. కుక్క ఒక కోడిపిల్లను చంపి తినొచ్చు. కోడి ఓ బల్లిని పురుగు పుట్రను చంపి తినొచ్చు. కానీ వీరు మనుష్యులు కదా! మానవ ధర్మం అంటూ ఒకటుండాలి కదా! తమ ప్రాణం నిలుపుకోవటానికి ఎంతవరకు జీవహింస చేసుకోవచ్చునో అంతవరకు చేసుకోవచ్చు. జీవహింస అనేది లేకుండా ఏ ప్రాణి ఈ భూమ్మీద బతకలేదు. ఓ వ్యక్తి కొంత బియ్యాన్ని పొయ్యి మీద ఉంచి ఆహారం కొరకు ఉడికించాలనుకోండి. ఆ బియ్యాన్ని అంటిపెట్టుకొని కొన్ని సూక్ష్మజీవులు ఉండే అవకాశముంది. అవి నశిస్తాయి. ఇది కూడా జీవహింసే కదా!

ఇంకో ఉదాహరణ: తోటకూర పప్పు చేసుకున్నారు అనుకుందాం. తోటకూరకు కూడా ప్రాణముంటుంది కదా! అది కూడా జీవహింసే కదా. మనిషి బతకాలంటే ఆ మాత్రం జీవహింసను మినహాయించక తప్పదు. అలా కాక మనలాంటి అల్పజీవుల్ని పెంచటమేంటి? కోసి తినటమేంటి? అని వివరంగా ధర్మాధర్మాలను గురించి ఉపన్యాసమిచ్చింది పెట్టకోడి.

ఇంతసేపు ఓపిగ్గా విన్న పుంజుకోడి "పెట్ట మరదలా! ధర్మా ధర్మములను గురించి మనుష్య ధర్మం, జంతున్యాయం... ఇలాంటి వాటి గురించి ఇంత వివరంగా చెప్పుతున్నావు. ఇవన్నీ నీకలా తెలిశాయి, వింటుంటే ఆశ్చర్యంగా ఉందే!" అని ప్రశ్నించింది.

అందుకు పెట్టకోడి "ఓ... అదా పుంజు మామా! నిన్న నేను మేతకోసమని అలా అలా కొంత దూరం వెళ్లిపోయాను. అక్కడ మన కోళ్లగుంపు కనబడింది. ఏంటా అని మరింత దగ్గరికెళ్లి చూశాను. అక్కడ ఒక తెల్లపుంజు మన కోళ్ల సమూహాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉంటే విన్నాను. ఇప్పుడు అడిగావు కాబట్టి అక్కడ విన్న విషయాలు నీకు చెప్తూ ఉన్నాన"ని చెప్పింది.

పెట్టకోడి చెప్పిన సమాధానంతో పుంజుకు విపరీతమైన కోపం వచ్చేసి ఊగిపోతూ ఇంకొక పుంజుగాణ్ణి గురించి నా దగ్గర పొగిడితే నాకు కోపం వస్తుందని నీకు తెలుసుగదా! తెలిసి ఎలా ప్రస్తావిస్తావు? ఇంతకు ఆ పుంజుగాడితో నీకేం పని? ఎందుకు వెళ్లావు? ఇకమీదట ఆ పుంజే గాదు, ఏ పుంజుతో నీవు కలవకూడదు. అలా కలిసినా నా దగ్గర ప్రస్తావించకూడదు. తెలిసిందా?" అని గట్టిగా హెచ్చరించింది.

దీంతో పెట్టకోడికి కోపం వచ్చేసింది. నువు ఊరిలో ఎన్ని కోడిపెట్టలుంటే అన్నిటితో తిరిగొస్తావు. నేను పక్కింటి పుంజుబావను గురించి చెప్తే నీకు కోపం వస్తుందా? మీరు తిరగొచ్చు, మేం తిరిగితే చెడిపోతామా? మీ మగబుద్ధి పోనిచ్చుకున్నారు కాదని" దెప్పి పొడిచింది.

కోడిపుంజు అంతే దీటుగా "నిజమే! మా మగజాతి తిరిగితే తప్పులేదు. మీరు మాలా తిరగకూడదు. తిరిగితే చెడిపోతారు. తెలిసిందా?" అని రెట్టించింది.

పై మాటలు విన్న పెట్టకోడి కోపం ఆపుకోలేకపోయి- "ఓహో! ఈ జబ్బు ఒక్క మానవజాతిలోనే ఉందనుకున్నాను. మన జాతిలోకీ పాకిందన్నమాట. ఆ జాతిలో మగవాడు ఎన్ని తిరుగుళ్లయినా తిరిగొస్తాడు,

కుక్క నక్కదంటే పశుధర్మం. నక్క ఒక మేకను చంపి తొనిచ్చు. కుక్క ఒక కోడిపిల్లను చంపి తొనొచ్చు. కోడి ఓ బల్లిని పురుగు పుట్రను చంపి తినొచ్చు. కానీ వీరు మనుష్యులు కదా! మానవ ధర్మం అంటూ ఒకటుండాలి కదా! తమ ప్రాణం నిలుపుకోవటానికి ఎంతవరకు జీవహింస చేసుకోవచ్చునో అంతవరకు చేసుకోవచ్చు.

ఆడది మాత్రం తిరగకూడదని ఆంక్షలు విధిస్తాడు. వాళ్లు ఒక సామెత కూడా చెప్తూ ఉంటారు. మగవాడు తిరక్క, ఆడది తిరిగి చెడిపోతుందని.

మీ పుంజు జాతిలో ఇలా ఒకరంటే ఒకరికి గిట్టదని తెలిసే ఈ దుష్ట మానవులు కొన్ని ప్రాంతాలలో మీ కాళ్లకు కత్తులు కట్టి మీకు-మీకు పందేలు పెట్టి లక్షల రూపాయలు పందేలు కింద వొడ్డుతున్నారంట. వారి దుర్నీతిని గ్రహించలేని మీరు ఒకరిని ఒకరు పొడుచుకొని చస్తూ ఉన్నారు" అని బుద్ధి చెప్పడానికి ప్రయత్నించింది.

పెట్టకోడి చెప్పినదాంట్లో కొంత వాస్తవం లేకపోలేదని గ్రహించిన పుంజుకోడి కొంత వెనక్కు తగ్గి-

"పెట్టమరదలా? ఈ మానవులలోను మంచివారు లేకపోలేదు. ఉత్తములైనవారు అనేకమంది ఉన్నారు. వీరు కేవలం శాకాహారమే తింటారు. ఇదికాక కొన్ని సంఘాలుగా ఏర్పడి మనకోసం పోరాడటమే కాక పందేలు, వాటిమీద కోర్టువరకు వెళ్లి మన తరపున తమ నిరసనను వ్యక్తపరుస్తూ ఉన్నారు. ఇక మధ్యములైన కొంతమంది వారంలో ఒకటి రెండు రోజులు మాత్రం మాంసాహారం తింటూ మిగిలిన రోజులు జీవహింసకు దూరంగా ఉంటే; ఇక అధములైనవారికి మాత్రం ప్రతిరోజు మనల్ని చంపి తినందే పొద్దుపోదు ముద్ద దిగదు.

పుంజుకోడి మాటలు విన్న పెట్టకోడి పుంజు "మామా! మన దురదృష్టం అలా ఉండగా ఎవరినని ఏం లాభం? కొంత మంది మనకోసం కోర్టుకెళ్లారు, బాగానే ఉంది. ఆ తీర్పు ఎలా ఉందంటే 'కట్టె విరగకూడదు.. పాము చావకూడదు' అన్నట్టుగా ఉంది. ఇంకో విషయమేమంటే-

"ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులు ఇది సంప్రదాయ క్రీడ, అనుమతులివ్వండని అడగటం మరీ విడ్డూరంగా లేదా? దీంతో ప్రభుత్వం అనుమతినివ్వాలా? వద్దా?" అని చెప్పలేని పరిస్థితిలో ఉంటే మనల్ని రక్షించాల్సిన పోలీసులేమో మొక్కుబడిగా దాడులు జరిపి చేతులు పైకెత్తేస్తూ ఉన్నారు. కాపాడాల్సిన వారంతా ఇలా ఒకరి తర్వాత ఒకరు చేతులెత్తేస్తూ ఉంటే ఇక మనల్ని కాపాడే నాథుడెవ్వడు?" అని తన బాధను వ్యక్తపరుస్తూ- సరేలే! పుంజుమామా! ఎలా జరగాలని ఉంటే అలా జరుగుతుంది. ఇప్పటికే రెండవ జాము కూడా గడిచిపోతోంది. నిద్దురపో! ప్రాణాలతో ఉంటే ఉదయాన్నే కలుసుకుందాం!" అంటూ రెండూ నిద్రకు ఉపక్రమించి కాసేపు నిద్రపోయాయి కూడా.

కొంతసేపటికి బయటెక్కడో ఒక పుంజుకోడి కొక్కరోకో అని కూసింది. దీంతో మెలుకువ వొచ్చిన గంపకింద వున్న పుంజు ప్రతిగా గట్టిగా కూసింది. దాంతో గూటిలో ఉన్న పెట్టకోడికి మెలుకువ వచ్చి విసుక్కుంటూ తగ్గు స్వరంతో "అట్టా కుయ్యకయ్యా కోడిమగడా! అసలే ఆదివారం. ఇంటికి అల్లుడు వేరే వొచ్చుండాడు" అని గుర్తు చేసింది.

తను చేసిన తప్పు తెలుసుకొన్న పుంజు సంజాయిషీ ఇచ్చుకున్నట్టుగా "పెట్టమరదలా! తెల్లారిపోతూ ఉంటే కూశాను. అలవాటయిపోయింది గదా!" అంది.

పెట్టకోడి జోక్యం చేసుకుంటూ "పుంజుమామా! మనం కూత వేస్తేనే తెల్లవారేది. ఇప్పుడు కూస్తే మన బతుకులే తెల్లవారేటట్టుంది. ఈ రేయి ఇలాగే తెల్లారకుండా ఉండనీ. ఓ గంట గడిచినా సంతోషమే. ఇంతకంటే మనం చేయదగింది ఏముంది? అల్పజీవులం!" ■







కార్టూన్లకు ఆహ్వానం

కార్టూనిస్టులనుండి ఆరోగ్యకరమైన హాస్యాన్ని అందించే కార్టూన్లను స్వాగతిస్తున్నాం. అంశం ఏదైనా సరే! మంచి హాస్యాన్ని అందించాలి. కార్టూన్లతోపాటు మీ పేరు, చిరునామా, హామీపత్రం తప్పనిసరిగా జతచేయాలి. ఎంపిక కాని కార్టూన్లను తిప్పి పంపగోరేవారు తగిన పోస్టేజీ జత చేసిన కవరు పంపించాలి.

కార్టూన్లు పంపించాల్సిన చిరునామా:
ఎడిటర్, ఆదివారం వార్త నం.396, లోయర్ ట్యాంక్‌బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.

ఈ వారం కవిత్వం

మట్టితల్లి కన్నీళ్లు...

మట్టి మౌనంగా
ప్రవహిస్తోంది నదిలా కన్నీళ్లతో
పచ్చని కోనసీమ వరిపొలాలు
రొయ్యమడుగై నవ్వుతున్నందుకు
మౌనఘోష

ఆకుమడి అమ్మ జ్ఞాపకంగా
మిగిలిపోయింది
ఎంత లోతైన గాయమది?

కరెన్సీ మత్తులో మనిషి
గుండెను మరచిపోయాడు

ఆగిపోయిన మట్టిశ్వాస
శరీరాన్ని వదలి వెళ్లిపోయింది

ఇంత కాలం
పచ్చని అనురాగాన్ని అందించిన
మట్టి ఒక జ్ఞాపకంగా
మిగిలిపోయింది

రొయ్య పచ్చ కాగితాల
కోసం
అన్నం తినిపించే
మట్టితల్లిని వదలి
రొయ్య సవతి తల్లికోసం
ఆరాటపడిపోతున్నాడు

కాలంతో
కాగితం ప్రయాణం ఎంత కాలం
అధికారులు అవినీతి నిద్రలో
కాలుష్యపు విషపు క్షణాలు

దారినిండా చిగురిస్తున్నాయ్

గత నడకలో
చిగురై ఎదురొచ్చిన మట్టి
నేడు
నిశ్శబ్దంలా కన్నీళ్ల
రొయ్య కంపుతో
ఇప్పుడు మనిషి జీవితం
రొయ్యకోసం
మళ్లీ మట్టి ఒడిలో ఆడుకోవాలని
నా చిన్న ఆశ

– నల్లా నరసింహమూర్తి

(కోనసీమలో పొలాలన్నీ రొయ్య మడుగులై
కంటతడి పెడుతున్న దృశ్యం చూసి)

గుండె తడి

భావాలు అందమైనవైతే
అక్షరాలూ అందంగా కన్పిస్తాయి!
మనసు మంచిదైతే
మనిషీ అంతే!

అంతదాకా–
మనతో మెలిగిన మనిషి,
అంతలోనే–
అనంత లోకాలకు వెళ్తుంటే
దుఃఖ ప్రవాహాన్ని ఆపేదెవరు?

ఒక జీవి
నిర్జీవంగా వెళ్తున్న వేళ,
మిగతా జీవులన్నీ
జీవచ్ఛవాలయ్యాయి!

జీవించడం,
మరణించడం
అత్యంత సహజం!
అయినా అదొక
మింగుడు పడని వాస్తవం!

– పుట్టి గిరిధర్

చీకటి చెలిమి

చెరువుగట్టు, సంధ్యా సమయం
ఇంటికి తిరుగు కూలీలు
ఆవులు తిరుగురాక

దూడల అరుపులు

చెట్లపై పక్షుల కోలాహలం
పెద్దవి పెద్ద కొమ్మలనాక్రమించె
చిన్నవి తోపుల్లకు గురౌతుండె
తల్లిచెట్టు మదన పడుచుండె, మౌనం
వహించె

చీకటిపడే, అంబరము రంగు
మారిపోయె

ఎక్కడనుంచో ఓ కమ్మని వెలుతురు
పిలువలేదు, ప్రయోజనము తెలియదు
జాబిలమ్మ, ఏమి చెప్పవలె

నీలాకాశం ఓ వింత
నలుపాకాశం వింతలో వింత
దినచర్యలు ఫేడవు
చీకటి చుక్కలతో ముస్తాబవు

స్తబ్దుగ చెట్లు, గుట్టలు
ఏర్పడే నీడలు
కురిసే వెన్నెల కాంతులు
నిశ్శబ్దపు ప్రపంచం

దుష్ట సంఘటనలూ జరుగు
క్రూర జంతువులు వేటకు
బయలుదేరె
బలహీనులు బలవు
ఆనందాశ్రమలో విచార స్థితి

పృథ్వి చల్లబడు
శ్రమజీవులు విశ్రాంతి పొందు
చందమామను చూపిస్తూ ముద్దలు
కుడుపు
బిడ్డ తల్లి ఒడిలోకి నిద్రలో జారు

– త్రిపురాన శ్రీరామమూర్తి

రచనలకు ఆహ్వానం

రచయితలనుండి కథలు, కవితలు, సమకాలీన వ్యాసాలు స్వాగతిస్తున్నాం. రచనలతోపాటు మీ పేరు, చిరునామా, హామీపత్రం తప్పనిసరిగా జతచేయాలి. ఎంపిక కాని రచనలు తిప్పి పంపగోరేవారు తగిన పోస్టేజీ జత చేసిన కవరు పంపించాలి. ఇతర పత్రికల పరిశీలనలో ఉన్న రచనలు పంపించకండి. **రచనలు పంపించాల్సిన చిరునామా:**

ఎడిటర్, ఆదివారం వార్త నం.396, లోయర్ ట్యాంక్‌బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్–80

చిన్న కథలు

ప్రాయశ్చిత్తం

– తంగిరాల చక్రవర్తి

అది రాజధానిలోని ఓ స్టార్ హోటల్. నిత్యం క్రికెట్, సినీ, రాజకీయ స్టార్స్‌తో కిటకిటలాడుతూ ఇంద్రభవనం లాంటి గదులు, బార్, రెస్టారెంట్స్, స్విమ్మింగ్ పూల్స్, క్యాబరే నృత్యాలు, కాల్‌గర్ల్స్‌తో కోలాహలంగా వుండే మర్యాదస్తుల విలాసవంతమైన అతిథి గృహం!

సామాజిక మాధ్యమాల్లో, మీడియాలో సినీ, నాటక రంగంలో ఎలక్ట్రానిక్ మీడియాలో పేరు ప్రఖ్యాతులున్న చక్రధర్ విషం సేవించి మృతి నొందాడన్న వార్త సంచలనమైంది నగరంలో.

మీడియా హడావుడి చెప్పక్కర్లేదు. రకరకాల కథనాలు.. ఊహాగానాలు. డైలీ అతని సూసైడ్ నోట్ నిజాలు చెప్పాలి!! గత రెండు రోజులుగా అతనికి సేవలందించిన రూంబాయ్ కోటయ్య కథనం విలేకరులకు ఆసక్తి కలిగించింది.

చనిపోయిన చక్రధర్ తనకు 20 సంవత్సరాలుగా తెల్సునని, తమ యూనియన్‌కు నాటికలు రాసి ఇచ్చేవాడని, సినీరంగంలో యాక్టర్, రైటర్‌గా ఎదిగాడని, ఈ ఊళ్లోనే ఎక్‌స్ట్రా వేషాలు వేసే నటి నీలిమతో చాలా కాలం సహజీవనం చేసాడని, వారికి పుట్టిన బిడ్డను హాస్టల్‌లో వేసి చదివించాడని, దాదాపు 10 సంవత్సరాలు నీలిమ-చక్రధర్‌లు కలుసుకోలేదనీ, గత రెండు రోజుల క్రితం అనుకోని పరిస్థితుల్లో నీలిమ కుమార్తెను, నీలిమను కల్సుకోవడం, ఆమె చక్రధర్‌తో గడపటం, ఇద్దరూ నీలిమ కుమార్తె సుందరి హాస్టల్‌కెళ్లడం, గత రాత్రి తాను జత కట్టిన సుందరి తన ప్రియురాలు నీలిమ కుమార్తె కావడం! యాదృచ్ఛికమో! కాకతాళీయమో! ఓ ఘోరం జరిగింది.

తాను ఇక బతకక్కూడదు... అంటూ రాత్రంతా నిదరపోకుండా విపరీతంగా తాగాడు. తనలో తాను తిట్టుకున్నాడు. స్లీపింగ్ పిల్స్ వేసుకొన్నాడు. ఎంత వాదించినా వినలేదు. ఈ ఊళ్లోనే వున్న వీరి ఫ్రెండ్ బ్రహ్మానికి ఫోను చేసాను. అప్పటికే ఆయన మృతి చెందినట్టు చెప్పారు డాక్టర్స్" అన్నాడు కన్నీళ్లు తుడుచుకొంటూ కోటయ్య.

"అవును...! చాలా సున్నిత మనస్కుడు. అమ్మాయిల పిచ్చి మొదటినుండి వుందిగానీ ముంబయ్ వెళ్లాక 10 ఏళ్ల తర్వాత ఇప్పుడే వచ్చాడు ఈ విజయవాడకు. నాకు 20 ఏళ్లుగా తెలుసు. మంచి కవి, రచయిత కూడా" అన్నాడు, స్టెతస్కోప్ మెడనుండి తీసి చేతిలో పెట్టుకొంటూ.

పోలీసులు, ఇతర డాక్టర్స్ హోటల్ మేనేజర్ జరగాల్సిన ఇతర ఫార్మాలిటీస్ పూర్తి చేసి బాడీని పోస్టుమార్టమ్‌కు, తన కుటుంబ సభ్యులున్న ముంబయ్‌కు చేర్చే ఏర్పాట్లు చేస్తున్నారు.

టీవీల్లో వార్తలు చూసిన నీలిమ, సుందరి, చక్రధర్‌లను ఎరుగున్న రచయితలు, కవులు, లాయర్లు, ఇతర పార్టీ ప్రముఖులు వచ్చారు.

"వీడు తొలి రోజుల్లో విప్లవం, అభ్యుదయం, ఆదర్శం అనే కథలు, పాటలు రాసాడు. మందుకు, మగువలకు అందరి రైటర్స్‌లాగే వీడు బానిసై ఇలా తాగి... తాగి చచ్చాడు" అన్నాడొక బ్రాహ్మణ పూజారి.

"మా బాగా సెలవిచ్చారు. సినీ ప్రముఖులంతా ఇంతే. తాగుడు... ముండలు! ఛ ఛ అన్నాడో పెద్దాయన. "వీడికి పెళ్లాం, పిల్లలు లేరు. అభ్యుదయం.. ఆశయం... విప్లవం..." అంటూ పెళ్లి చేసుకోలేదు" అన్నాడొక మధ్య వయసున్న వ్యక్తి.

"తన యావదాస్తి ముంబయ్‌లోని అపార్ట్‌మెంట్, బ్యాంక్ ఎఫ్‌డిలు, నీలిమా సుందర్‌కు చెందాలి" అని సూసైడ్ నోట్ లోనూ, డైరీలోనూ రాసిపెట్టాడు. తేదీ, నెల, సంవత్సరం, సమయం కూడా వేసి సంతకం పెట్టాడు, చక్రధర్. తన బాడీ, కళ్లు, కిడ్నీ, అవయవాలు మెడికల్ కాలేజీకి ఇవ్వాలని కోరాడు.

"తుచ్ఛమైన కోర్కె.. రెండు నిమిషాల బయోలాజికల్ నీడ్ హోదాని, కీర్తిని, సంపదను ఎలా ధ్వంసం చేసిందో కదా!" అని కోటయ్య, బ్రహ్మం కుమిలిపోయారు.

దుర్గమ్మ సాక్షిగా పడమటి కనుమల్లోకి జారుకున్నాడు సూర్యుడు.

తెలివితక్కువ దద్దమ్మ!?

– అమ్జద్

ఓ పిసినారి చిల్లరకొట్టు యజమాని కూతురుతో పక్కింటి కుర్రాడు ప్రేమలో పడ్డాడు.

రోజులు వారాలుగా, వారాలు నెలలుగా, నెలలు సంవత్సరాలుగా మారిపోసాగాయి. కానీ ప్రేమించుకొన్న ఇద్దరికి పెండ్లి అయ్యే సూచనలేమీ కానరావట్లేదు!

ఓ రోజు సాయంత్రాన రూప తన నాన్నగారితో డైరెక్ట్‌గా తమ పెండ్లి గురించి మాట్లాడమని ప్రోత్సహించి, ధైర్యం చెప్పి పంపించింది, అతన్ని.

మరో రోజు తెలతెల్లారుతూండగానే, రూప నాన్న కొట్టు తెరవడానికి వెళ్లిపోయాక కోపవదనుడై వచ్చాడతడు, రూప ఇంటికి.

రూప జిజ్ఞాసగా అడిగింది "ఏమైంది? నాన్నగారు ఒప్పుకున్నారా?" అని.

"నా మొహం ఒప్పుకున్నారు" కోపంగా అన్నాడు.

కండ్లు మిటకరిస్తూ అతనివైపు చూడసాగింది.

"ఆ పిసినారి వెధవ రాత్రి నిన్ను చితకబాదాడా లేదా వెధవ వేషాలు వేసినందుకు?" ప్రశ్నించాడతడు.

"అలాంటిదేమి లేదు. కానీ మా నాన్నను అలా అంటావేమిటి?"

"...!?" అని కూడా అన్నాడు.

"ఏమిటీ? మా నాన్నను అలా అంటావా? తెలివి లేని దద్దమ్మ అని"

"మరింకేమని చెప్పను? నీ బలవంతాన వారి దగ్గరికెళ్లి, వారి కాళ్లమీద పడి రూప లేకుండా నేను బతకలేనని వేడుకుంటే జవాబేమిచ్చాడో తెలుసా? ఆ ముసలి పీనుగు!"

"శేఖర్! మైండ్ యువర్ లాంగ్వేజ్" గట్టిగా అరిచింది తన నాన్నగారిని అలా అన్నాడని.

"సరే! నీ ఇష్టం. నేనే నోరు మూసుకుంటాను" సోఫా సెట్‌లో నుంచి లేచి నిలబడ్డాడు శేఖర్, బయటికెళ్లడానికి.

రూపలో- "ఇంతకు తన నాన్న ఏమన్నాడో తెలుసుకోవాలని కుతూహలం జనించింది. కొద్దిగా తగ్గి "ఇంతకు మా నాన్న ఏం చెప్పాడు డియర్?" అని అడిగింది ప్రేమగా.

"నీ చివరి అంత్యక్రియలకు పెట్టుబడి పెడ్తానులే!" అని చెప్పాడు, బుంగమూతి పెట్టుకొంటూ.

గట్టిగా నవ్వింది రూప.

శేఖర్ అర్థంగాక తెల్లమొహం వేశాడు.

ఇంతలో లోపలనుంచి రూప అమ్మగారు ఓ చిన్న మిఠాయి డబ్బాను చేతిలో పట్టుకొని, వారిద్దరికి దగ్గరగా వచ్చి చిరునవ్వులతో శేఖర్‌కు, ఆ తర్వాత రూపకు నోట్లో లడ్డూ పెట్టింది.

అర్థంగాని శేఖర్ చోద్యంగా తల్లి, కూతురువైపు చూడసాగాడు దద్దదమ్మలా!

"నాన్నగారు ఒప్పుకున్నారు" అని తుర్రుమని పారిపోయిందక్కడ నుంచి సిగ్గుపడిపోతూ రూప.

వాస్తువార్త

వాస్తువిద్వాన్ సాయిశ్రీ

డా॥ దంతూరి పండరినాథ్

3-2-4, కింగ్స్‌వే, సికింద్రాబాద్- 3

సెల్స్: 9885446501/ 9885449458

క్షుద్ర వేధ అంటే ఏమిటి?

పిఎస్ - కాకినాడ

క్షుద్ర వేధ గురించి వివరించగలరు.

అపరాజిత పృచ్ఛ అనే వాస్తు గ్రంథంలో- గృహంలో కొన్ని చెట్లు ఉన్నట్లయితే కలిగే దోషం 'క్షుద్ర వేధ' దోషంగా పేర్కొన్నారు. గృహావరణలో ఉండవలసిన మొక్కలు, చెట్లు తేనెపట్టులు, ఉప్పలమ్మలు,మొండి చేతులు, పుట్టలు, బొరియలు మొదలయిన అనేక విషయాల గురించి వాస్తు శాస్త్రంలో విస్తార మైన, మర్మపూరితమైన విషయాలెన్నో ప్రస్తా వించారు. ఆవరణలో కొన్ని చెట్లు ఉండటం దోషం.ఆవరణలో ఏ చెట్టు ఎక్కడ వుండాలో అక్కడ ఉన్నట్లయితే అది దోషం కాదు. ఆవ రణలో ఏ చెట్టు ఎక్కడ ఉండకూడదో అక్కడ ఉన్నట్లయితే అది దోషం. ఇలాంటి విషయాలు ముందు జాగ్రత్తకోసం తెలుసు కొని ఉండటం ప్రతి ఒక్కరికీ అవసరం. వాస్తుశాస్త్రంలో చెట్లని నరికివేయాలని లేదు.

గృహానికి ఏ చెట్టు ఎటు పక్కన ఉంటే మంచిది కాదో వివరించారు. ఒక మొక్కను నాటిన తరువాత కాలక్రమంలో అది పెరిగి పెద్దదవుతున్నపుడు భూమి అడుగున విస్తరించే వేర్లవలన కాంపౌండ్ గోడలకు గాని, ఇంటి పునా దులకు గానీ భంగం వాటిల్లకూడదు.

వృక్ష పైభాగం శాఖోపశాఖలుగా విస్తరిం చినప్పుడు భవనానికి భంగం వాటిల్లకూ డదు. ఈ విధంగా భంగం వాటిల్లటం వల్ల కూడా వాస్తుదోషాలు ఏర్పడి చెడు ఫలితా లను పొందాల్సి వస్తుంది. అందుకని వృక్షాలు ఏ ఆటంకాలు లేకుండా పెరిగి విస్త రించడానికి అవసరమైనంత ఖాళీ స్థలం (ఆవరణ) ఉన్నప్పుడు మాత్రమే వృక్షాలను పెంచటం మంచిది. గృహావరణలో పులి చింత, వాకుడు, నల్ల ముప్పి, నేలములగ, తేనెపట్టు ఉన్నట్లయితే 'క్షుద్రవేధ' అనే దోషం ఆ గృహానికి సంభవిస్తుందని చెప్పారు.

'క్షుద్ర వేధ పశుహానికరం భవేత్' అనే శాస్త్ర వచనం ప్రకారం 'క్షుద్రవేధ వలన పశుహాని' కలుగుతుంది. నేలములగ చెట్టు, తేనెపట్టుల విషయంలో మతభేదాలున్నాయి. తేనెపట్టులు గృహానికి దక్షిణ నైరుతి, పడమర దిక్కులయందు ఉన్నట్ల యితే చెడు ఫలితాల నియు; తూర్పు ఈశాన్య, ఉత్తర దిక్కుల యందు ఉన్నట్లయితే చెడు ఫలితాలు ఉండ వని కూడా తెలియజేశారు.

ఆరోగ్య సమస్యలను అధిగమించేదెలా?

రామారావు - చీరాల

ప్రశ్న: మాది పడమర వీధి, పడమర (సింహద్వారం) వాయువ్య సింహద్వారంతోగల గృహం. ఉత్తర వాయువ్యం పడమర వాయువ్యం మూల లెట్రిన్ ఏర్పాటు చేసి, ట్యాంకును నైరుతిలో గల మెట్ల కింద ఏర్పాటు చేసాం. అలా నిర్మించటం దోషమా? పరిహారమేమిటి? నా భార్య ఎప్పుడూ అనారోగ్యంతో, ఆపరేషన్లతో సతమతమవు తోంది. నాకూ ఆరోగ్యం బాగాలేదు.

జవాబు: మీ ఇంటి వాస్తు దోషాలు మీరే చెపుతున్నారు. మీరు సూచించినట్టు లెట్రిన్, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణాలు మాత్రం పూర్తిగా వాస్తు వక్రతలనే చెప్పాలి. ఇలాంటి దోషాలు న్నపుడు తీవ్ర అనారోగ్య సమస్యలు, పనుల్లో అస్వతంత్ర మొదలయిన తీవ్ర పరిణామాలు ఏర్పడతాయి. వెంటనే మీరు వాయువ్య మూలనున్న లెట్రిన్ గదిని పూర్తిగా, పునాదులతో సహా తీసివేయండి. పశ్చిమ, ఉత్తర ప్రహరీలు కలిసే మూల నున్న పునాదులను ఏమీ చేయకూడదు. లెట్రిన్‌కున్న తూర్పు, దక్షిణ గోడలను, పునాదులను మాత్రమే తవ్వి తీసేయవలసి ఉంటుంది.

నైరుతి మూల నిర్మించిన సెప్టిక్ ట్యాంక్‌ను కూడా అందినంత మేరకు కొట్టేసి, శుభ్రపరచి పూర్తిగా మంచి మట్టితో పూడ్చేయాలి. గృహానికి తూర్పున గానీ, ఉత్తరాన గానీ వాస్తు ప్రకారం సరైన స్థలంలో సెప్టిక్ ట్యాంక్‌ని నిర్మించ వచ్చు. నైరుతి మూలన మెట్లకింద లెట్రిన్, బాత్‌రూమ్ లేదా స్టోర్ రూమ్... ఏ గది కూడా నిర్మించ కూడదు. ఇంటి లోపలున్న అటాచ్‌డ్ బాత్ రూమ్స్‌తో సరిపెట్టవలసిందే! ఈ మార్పులు చేయటం వలన మీ అనారోగ్య సమస్యలు గానీ, ఆర్థిక సమస్యలుగానీ మీరూహించ నంత వేగంగా పరిష్కారం అయ్యే అవకాశా లున్నాయి.

అవివాహితులు శంకుస్థాపన చేయవచ్చా?

కృష్ణస్వామి - ప.గో. జిల్లా

ప్రశ్న: మా ఇంటిని 4 సంవత్సరాల క్రితం పడగొట్టి కొత్తగా నిర్మించాం. అనుకోని పరిస్థి తుల్లో పెళ్లి కాని నేను (20 సం॥లు) శంకు స్థాపన చేసాను. అప్పటి నుండి కుటుంబ పరి స్థితి చాలా దిగజారి పోయింది. అన్నద మ్ములు ఐక్యతగా ఉండటం లేదు. ఏ పని చేసినా, చేద్దామనుకున్న ఆ పని మధ్యలో ఆగిపోవడంగాని/ ఆలస్యం అవడంగానీ జరు గుతోంది. అభద్రతా భావం, మానసిక ఆందో ళన పెరుగుతోంది. మా ఇంటికి ఏ విధమ యిన ప్రహరీ గోడలు లేవు. తూర్పు, ఉత్తర దిక్కుల్లో మాత్రం ప్రహరీ గోడలాగా 'దడి' కట్టాం. ఉన్న దడికి ఏ మూలన దారి ఏర్పాటు చేసుకోవాలో చెప్పగలరు. చేతికి ఎంత డబ్బు వచ్చినా మంచి నీళ్లలా ఖర్చువుతోంది.

జవాబు: ఉత్తరపు ద్వారానికెదురుగా ఉత్తరపు దడికి మార్గాన్ని వదిలి పెట్టవచ్చు. మన శాస్త్రాల్లో అనేక విషయాలు చాలా నిర్దిష్టంగా పేర్కొన్నారు. అందులో భాగం గానే ఎటువంటి కార్యక్రమాల్లో ఎవరు పాల్గొనాలో, ఎవరు పాల్గొనకూడదో.. అనే విషయాలు కూడా పొందుపర్చారు. గృహా రంభ సమయంలో జరిగే శంకుస్థాపనలాంటి కార్యక్రమాల్లో భార్యాభర్తలిద్దరూ కూర్చోవాలి. ఒకవేళ గృహ నిర్మాణకర్త వివాహం కానివా రైనా, ఒంటరివారైనా కూర్చోకూడదు. వారి తల్లిదండ్రులు/అన్నదమ్ములు/కొడుకు-కోడలు లేదా కూతురు- అల్లుడు, బావ- చెల్లెలు కూర్చోవచ్చు. మేనత్త, మేనమామలు కూడా కూర్చోవచ్చు. పూజా కార్యక్రమం జరిగి ఎంత కాలమైంది? కూడని విధంగా కార్యక్రమంలో పాల్గొనటం కూడా దోషమే అవుతుంది. ఒకసారి వ్యక్తిగతంగా ఫోన్ చేసి దోష పరిహారం తెలుసుకొని, పాటించి ఊరట పొందండి. ■

వాస్తువిద్వాన్ డా॥ దంతూరి పండరినాథ్ పాఠకుల సమస్యలకు ఆదివారం 'వాస్తువార్త'లో సమాధానాలిస్తారు. ఈ కింది కూపన్ జతచేసి సమస్యలు పంపవలసిన చిరునామా: **సాయిశ్రీ వాస్తు** కన్సల్టెన్సీ, 3-2-4, కింగ్స్‌వే, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-3

వాస్తువార్త

పూర్తి పేరు: -----------------------------------

పుట్టినతేదీ:----------------- ఊరు: -------------

జన్మనక్షత్రం:---------తల్లిపేరు:--------------------

చిరునామా: -----------------------------------

----------------- ఫోన్: --------------------

పర్సనల్ పాయింట్

చల్లా సుబ్రహ్మణ్యం
1 సి-ఐక్యూ టవర్స్, 3-4-540,
నారాయణగూడ, హైదరాబాద్-27
మొబైల్: 9866362224/ 9553662224
challascounsel@gmail.com
www.challascounsel.com

అమ్మాయిల్ని ఎలా ఆకర్షించాలి?

కె.ఎ.యస్ - సిద్దిపేట జిల్లా

ప్రశ్న: నా వయసు 26. గ్రాఫిక్ డిజైనర్ని. ఉన్నది లేనట్టుగా, లేనిది ఉన్నట్టుగా సృష్టించటం నా జాబ్. కానీ రియల్ లైఫ్‌లో ఉన్న ప్రేమనే చెప్పడం కష్టంగా ఉంది. నా కాలేజ్ డేస్‌లో ఒక అమ్మాయిని ఇష్టపడ్డాను. రెండేళ్ల పాటు తన చుట్టూ తిరిగేను. తను కూడా నన్ను ఇష్టపడుతుందేమోననే భ్రమలో బతికా. ఆడపిల్ల కదా! తన ఇష్టాన్ని చెప్పడానికి సిగ్గు పడుతుందేమో అనుకున్నా. ఇష్టం లేదని చెప్పడానికి ఇబ్బంది పడిందని తర్వాత అర్థమైంది నాకు. తర్వాత నా ఫ్రెండ్‌కి క్లోజ్ ఫ్రెండ్‌ని ప్రేమించా. తను మొదట్లో నాతో బాగానే మాట్లాడేది. తర్వాత కొన్ని కారణాల వల్ల మాట్లాడుకోవడం కూడా మానేశాం. అసలు అమ్మాయిని ఎలా ఆకర్షించాలి? వాళ్లని ఎలా ప్రేమించాలి? నా లవ్ సక్సెస్ కావడానికి సలహా చెప్తారా?

జవాబు: నాన్నా! ఉన్నది లేనట్లు; లేనిది ఉన్నట్లు భ్రమించేలా చెయ్యడం నీ ఉద్యోగం. నేనొప్పుకుంటా! స్టేజీమీద అలా చేసే వ్యక్తిని మాంత్రికుడు అంటారు. కానీ నిజ జీవితంలో అలాంటివేమీ జరగవు. ప్రేమను వ్యక్తం చెయ్యకుండా అమ్మాయి చుట్టూ రెండేళ్లయినా, ఎన్నేళ్లు తిరిగినా ఒకటే! ఆ అమ్మాయి గమనించలేదు కనుక బతికిపోయుంటావు. తర్వాత మరో అమ్మాయి ఫ్రెండ్ అయి బాగానే మాట్లాడేది అంటున్నావు. అదీ బాగానే వుంది. 'కొన్ని' కారణాల వల్ల మానేశాం అంటున్నావు చూడు... అసలు కీలకం అంతా అక్కడే వుంది. ఆ 'కొన్ని' కారణాలు నువ్వు చెప్తే సంతోషిస్తాను. నువ్వు చెప్పలేకపోయినా నా దగ్గరికొస్తే నేను చెప్పేస్తా, నీ ముడి విప్పేస్తా! అమ్మాయిల్ని ఎలా ఆకర్షించాలి? ఎలా ప్రేమించాలి? ప్రేమను ఎలా సక్సెస్ చేసుకోవాలి? అనేవి ఫిజిక్స్, ఎకనామిక్స్‌లాంటి సూత్రాలు కావు! ఒకరికి పని చేసేవి మరొకచోట పనికిరావు. హోల్‌సేల్‌గా నేర్చుకుని ఎక్కడ పడితే అక్కడ వాడుకునే వస్తువులు కావు. నువ్వు ముందుగా కొన్ని అత్యవసరమైన జీవన సూత్రాలు నేర్చుకోవాల్సి వుంది. ఆ తర్వాత ప్రేమ అంటే ఏంటి? ఎలా ప్రేమించాలి? అసలెందుకు ప్రేమించాలి? అనేవి నేర్పిస్తా! రా!

పిల్లలు మాట వినడం లేదు!

ఆర్.జె.కె - మాచెర్ల

ప్రశ్న: పెళ్లయి అయిదు సంవత్సరాలు. మాకు కవల పిల్లలు. ఇద్దరూ మగపిల్లలు. వాళ్ల వయసు నాలుగేళ్లు. పుట్టుకతో అన్నదమ్ములయినా ఇద్దరూ బద్ధశత్రువులు. వినడానికి మీకు చాలా ఆశ్చర్యంగా ఉన్నా వాళ్ల గొడవలు, చేష్టలు గురించి తెలిస్తే షాక్ అవుతారు. ఒకరంటే ఒకరికి క్షణం పడదు. ఒకడు పోక్‌మాన్ చూస్తానంటే ఇంకొకడు డోరేమాన్ చూస్తానంటాడు. ఈ గొడవ భరించలేక ఇంట్లో టీవీ కనెక్షన్ కట్ చేయించాం. ఇలా ఏ విషయంలోనైనా పోటీ పడి ఇల్లంతా ఒకటి చేయడం మాకు మామూలే. ఈ వయసులోనే ఇలా వుంటే వీళ్లు పెరిగి పెద్దయ్యాక ఏమవుతారోనని భయంగా వుంది.ఇద్దరినీ ఎలా మేనేజ్ చేయాలో తెలియడం లేదు. ఒకరిని మా పుట్టింటికి పంపించి, ఇంకొకణ్ణి మాతో ఉంచుకోవాలనుకుంటున్నాం. మా ఆలోచన సరైందనేనంటారా?

జవాబు: సమస్యనుంచి పారిపోయినా, సమస్యను దూరంగా పంపినా సమస్య పరిష్కారం కాదు. కారు నచ్చకపోతే అమ్మేయొచ్చు. ఇల్లు వద్దనుకుంటే ఇల్లూ అమ్మేయవచ్చు. కానీ ఇక్కడ వున్నది కొడుకు కదా! తనని సరి చేయాల్సిన బాధ్యత ఎప్పటికైనా మీదే! ఇంత చిన్న వయసులో తల్లిదండ్రులకి దూరంగా పిల్లలు పెరగడం నా దృష్టిలో కరెక్ట్ కాదు. ఈ రోజు- రెండు సమస్యలని మీరనుకుంటున్న వీళ్లిద్దరూ మీకు తరగని ఆస్తిలా తయారు చేసుకునే అవకాశం వుంది. కొంచెం కష్టమైనా ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోదల్చుకుంటే సెలవుల్లో పిల్లలిద్దర్నీ తీసుకుని మీరిద్దరూ (తల్లిదండ్రులు) రండి. వాళ్లిద్దర్నీ మీరు ఎలా సొంతం చేసుకోవాలో, ఎలా హేండిల్ చేయాలో నేర్చుకుందురుగాని.

అన్యోన్యత తగ్గిపోతోంది

వి.జి.కె - కర్నూలు జిల్లా

